# 20లోగా దళిత బంధు గ్రౌండింగ్ పూర్తి చేయాలి



కలెక్టర్ ఆర్ వి కర్ణన్

16వ పేజీలో...

కరీంనగర్ వార్త

మంగళవారం 13, సెప్టెంబర్ 2022 16 పేజీలు

# సహకార ఎన్నికల సందడి

- నవంబర్‌లో నిర్వహించేందుకు సన్నహాలు
- పలుకుబడి, ప్రోటోకాల్ ఉన్న పదవులు
- అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా సెస్ ఎన్నికలు
- టికెట్ల వేటలో నేతలు... అభ్యర్థుల వేటలో పార్టీలు
- గెలుపు గుర్రాల కోసం సమాచారం సేకరణ



**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రతిష్టలను పొందిన సంస్థ సిరిసిల్ల సహకార సరఫరా సంఘం (సెస్)కు త్వరలో జరుగునున్న ఎన్నికలకు అన్ని పార్టీల నాయకులు సిద్ధమవుతువున్నారు. సహకార సరఫరా సంఘం (సెస్)కు నవంబర్‌లో ఎన్నికలను నిర్వహిస్తామని రాష్ట్ర సహకార శాఖ హైకోర్టుకు అపిడవిట్ సమర్పించడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎన్నికల సందడి మొదలైంది. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతో పాటు 13 మండలాల పరిధిలో సెస్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలను అందిస్తూ ముందుకు సాగుతోంది.

2వపేజీలో...



# పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

2 లో..

- ఎత్తుకు తగ్గ బరువులేని పిల్లలపై ఫోకస్
- గర్భిణీలు, బాలింతలకు అవగాహన
- విజయవంతంగా పోషణ్ అభియాన్ పథకం
- ఈ నెల 30 వరకు పోషణ్‌మాసం కార్యక్రమాలు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంతో ఎదగాలంటే పోషకాహారం తప్పనిసరి. గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారంపై అవగాహన లేకపోవడంతో పిల్లలు ఆరోగ్యంగా పుట్టకపోవడంతో పాటు ఎదుగుదల ఉండడం లేదని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. గర్భిణీ, బాలింతలు, చిన్నారులు పోషకాలు లేని ఆహారం తినడం వలన అనారోగ్యం పాలవుతున్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వర పరిష్కారం చూపాలి

- ప్రజావాణికి 22 ధరఖాస్తులు
- జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు.

2వపేజీలో...

# జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు పరచాలి
- కలెక్టర్ ఆర్‌వి కర్ణన్

2 లో..



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** పాఠశాల విద్యను పటిష్టపరచడానికి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం (ఎఫ్ ఎల్ ఎన్) ప్రారంభించిన కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రాథమిక పాఠశాలలో పూర్తిస్థాయిలో అమలు పరచాలని కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

# పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

మొదటి పేజీ తరువాయి

దీనిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పోషకాహార లేమిని నివారించడానికి పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లావ్యాప్తంగా పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మహిళలకు, గర్భిణీలకు బాలింతలకు, చిన్నపిల్లలకు సమతుల పౌష్టికాహారం అందిస్తూ వారిని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుతున్నారు. 2018 నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్‌లో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ్ మాసం నిర్వహిస్తోంది. ఈ మాసోత్సవాల్లో భాగంగా ప్రతి వారం ఒక అంశంపై అవగాహన కార్యక్రమం చేపడుతున్నారు.

దేశంలోని పట్టణాలలో, గ్రామాలలో నివసించే చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ్ అభియాన్ పథకం కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా అమలు జరుగుతోంది. జిల్లాలోని చిన్నారులు, బాలింతలు, గర్భిణీలలో పోషకాహార లోపాన్ని నివారించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసాన్ని పోషణ మాసోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల మొత్తం జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. ముందుగా చిన్నారుల వయస్సుకు తగ్గ బరువు, ఎత్తును గుర్తిస్తారు. ఆ పిల్లల ఇంటికి ప్రత్యేకంగా అదనపు ఆహారం అందిస్తారు. నెల తర్వాత పిల్లల ఎత్తు బరువు ఎంత ఉందో సేకరిస్తారు. వివరాలను అంగన్‌వాడీ టీచర్లు నివేదికలు తయారు చేస్తారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సామూహిక శ్రీమంతాలు నిర్వహిస్తున్నారు. మహిళలకు పండ్లు, పూలు, చీరెలు పెట్టి వారందరినీ ఆశీర్వదిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో పోషణ మాసోత్సవం సంధర్భంగా నెల మొత్తం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పిల్లల్లో చురుకుదనం పోషకలోపం తగ్గించడం, పిల్లలు, మహిళలు, కౌమార దశ బాలికల్లో రక్తహీనతను తగ్గించడంతో పాటు తక్కువ బరువుతో పుట్టే పిల్లల సంఖ్యను తగ్గించడం వంటివాటితో పాటు కూరగాయలు, పండ్లు, ఇతర పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్నారు.



**పోషకాహారంపై అవగాహన:** జిల్లాలో కరీంనగర్ రూరల్ , కరీంనగర్ అర్బన్, గంగాధర, హుజురాబాద్ పరిధిలో నాలుగు ఐసిడిఎస్ ప్రాజెక్టులున్నాయి. మొత్తం 777 అంగన్‌వాడీ కేంద్రాలలో 4044 గర్భిణీలు, 4376 బాలింతలున్నారు. 0 నుంచి 6 నెలలలోపు శిశువులు 6171 మంది, 7 నుంచి 1 సంవత్సరంలోపు శిశువులు 5015 మంది, 1 నుంచి 3 సంవత్సరాలలోపు పిల్లలు 20181 మంది, 3 నుంచి 5 సంవత్సరాలలోపు చిన్నారులు 9763 మంది, మొత్తంగా 0 నుంచి 5 సంవత్సరాలలోపు గల 41130 పిల్లలందరికీ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సమతుల పౌష్టికాహారం అందిస్తున్నారు. చిన్నపిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను నేర్పడం, సెంటర్‌లో అందరి పిల్లలతో వినోద ఆటలతో పాటు విజ్ఞాన ఆటలు ఆడిస్తున్నారు. మూడు నుంచి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలు సెంటర్‌కు రావడంతో వారికి ఉదయం ఒక కోడిగుడ్డు అందిస్తున్నారు. మధ్యాహ్నం పోషకాలతో కూడిన బోజనం, తిరిగి మూడు గంటలకు న్యూట్రిషన్ ఫుడ్ పెడుతున్నారు. వీటిని తిన్న పిల్లలు పూర్తి ఆరోగ్యంతో



వయస్సుకు సరిపడా ఎత్తు, బరువు కలిగి ఉంటున్నారు. 6 నెలల నుంచి మూడు సంవత్సరాల వయస్సుగల పిల్లలకు నెలకు 16 గ్రుడ్లు, బాలామృతం ఇతర పోషక పదార్థాలను అందిస్తున్నారు. ఇలా ప్రతి ఒక్కరి ఎదుగుదలకు అంగన్‌వాడీ సెంటర్‌ల ద్వారా మంచి బలవర్ధకమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు.



**పోషణపై అవగాహన కల్పిస్తున్నారు:**
**ముక్కెర హరిత, మానకొండూర్**

శిశువు జన్మించిన నాటి నుంచి వెయ్యి రోజుల వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తున్నారు. బలవర్ధకమైన ఆహారాన్నిఅందిస్తున్నారు.



**బలవర్ధక ఆహారం అందిస్తున్నాం:**
**సబిత, జిల్లా సంక్షేమ అధికారి**

ప్రతి ఒక్కరి ఎదుగుదలకు అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా మంచి బలవర్ధకమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నాం.. పరిశుభ్రత డయేరియా నివారణ చర్యలు, పోషకాహార లోపంతో వచ్చే వ్యాధులను ఇతర విషయాలపట్ల మహిళలకు అవగాహన కల్పిస్తున్నాం.

# జిల్లాలో సహకార ఎన్నికల సందడి

మొదటి పేజీ తరువాయి




సెస్ సంస్థకు ప్రభుత్వం నియమించిన పర్సన్ ఇంచార్జి కమిటిని హైకోర్టు రద్దు చేయగా ఎన్నికలు తప్పని సరిగా నిర్వహించాల్సి వస్తోంది. సహకార శాఖ నవంబర్ మాసంలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలియజేయడంతో టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ నేతలు ఎన్నికలపై దృష్టి సారించారు. సెస్ ఎన్నికలు నవబంర్ లేదా డిసెంబర్‌లో జరుగుతాయని బావిస్తుండగా ఎవరికి అవకాశం లబిస్తుందనే చర్చలు అన్ని పార్టీల్లో మొదలయ్యాయి. జిల్లాలో సెస్‌కు జరిగే ఎన్నికల్లో ఎంపిక అయిన పదవులకు గౌరవం...ప్రోటోకాల్ ఉండడంతో ఆశించే వారి సంఖ్య అమాంతం పెరిగిపోతుంది. ఇప్పటికే టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థుల ఎంపిక కోసం వేట మొదలుపెట్టారు. గెలుపు గుర్రాలను ఎంపిక చేసేందుకు ఆయా పార్టీలు రహస్యంగా సమాచారాన్ని సేకరిస్తున్నాయి. అధికార టిఆర్ఎస్ పార్టీతో పాటు బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు కూడ సెస్ ఎన్నికలు సవాల్‌గా మారాయి. వచ్చే ఏడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ముందు సెస్‌కు ఎన్నికలు నిర్వహించనుండడంతో అన్ని పార్టీలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. మంత్రి కెటిఆర్‌కు సెస్ ఎన్నికలు ఒక సవాల్‌గా నిలిచాయి. మంత్రి కెటిఆర్ దీటుగా వ్యూహాత్మకంగా గట్టి అభ్యర్థులను పోటిలోకి దింపాలని బిజెపి, కాంగ్రెస్ పార్టీలు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ సారి సెస్ ఎన్నికల్లో గెలుపు గుర్రాలే లక్ష్యంగా టిఆర్ఎస్,బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులను నిలబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. నవంబర్ లేదా డిసెంబర్ మాసంలో ఎన్నికలు నిర్వహించనుండడంతో జిల్లాలో ఎన్నికల రాజకీయ సందడి చోటు చేసుకుంది. పార్టీ రహితంగా జరిగే ఎన్నికలయినప్పటికి అన్ని పార్టీలు సహకార ఎన్నికలను సవాల్‌గా తీసుకుంటున్నాయి. ఎలాగైనా తిరిగి సెస్‌ను కైవసం చేసుకోవాలని మంత్రి కెటిఆర్ బావిస్తున్నారు. అలాగే బిజెపి, కాంగ్రెస్ పార్టీల నేతలు కూడ సెస్ ఎన్నికల్లో గెలిచి తమ సత్తాను చాటాలనే లక్ష్యంగా ఉన్నారు. జిల్లాలో పోటీ చేయడానికి సిద్దంగా ఉన్న అన్ని పార్టీల నేతలు అగ్రనాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. సెస్‌కు చివరిసారిగా 2016లో ఎన్నికలు జరుగగా 2021 సంవత్సరం ఫిబ్రవరిలో పాలకవర్గం పదవీకాలం పూర్తయింది. అప్పటి వరకు సెస్ చైర్మగా కొనసాగిన దొర్నాల లక్ష్మారెడ్డిని పర్సన్ ఇంచార్జిగా ప్రభుత్వం ఒక కమిటిని వేసింది. పదిరోజుల్లోనే ఆ కమిటీని రద్దు చేసి కలెక్టర్‌ను సెస్‌కు పర్సన్ ఇంచార్జిగా నియమించింది. ఆ తరువాత ఈ ఏడాది ఏప్రిల్ 18న ప్రభుత్వం నియమించిన పర్సన్ ఇంచార్జి కమిటీ చెల్లదని కోర్టు రద్దు చేసింది. సెస్ పరిధిలో మొత్తం 255 గ్రామాలు, రెండు మున్సిపాలిటీలున్నాయి. సంస్థలో 2.69 లక్షల మంది సభ్యులున్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించే వినియోగదారులు 1.60 లక్షల మంది ఉన్నారు. ప్రతి నెలా సుమారు 12.50 కోట్ల రూపాయల విద్యుత్ బిల్లులు వసూలవుతాయి. సంస్థలో 372 మంది సిబ్బంది పని చేస్తుండగా వారికి నెలానెలా 2.60 కోట్ల రూపాయల జీతాలు ఇవ్వడం జరుగుతోంది. సెస్ సంస్థకు జిల్లాలో సుమారు 200 కోట్లకు పైగా శాశ్వత ఆస్తులున్నాయి. సహకార రంగంలో ఒక వెలుగు వెలుగుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉండడంతో సెస్ ఎన్నికలపై అన్ని పార్టీల నేతలు ఆశలు పెంచుకున్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో మంత్రి కెటిఆర్, వేములవాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు, ఇల్లంతకుంట మండలంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బోయినపల్లి మండలంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌లు చెప్పిన వారికే డైరెక్టర్ పదవుల టికెట్లు దక్కనున్నాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థుల కోసం వేట ప్రారంబించడంతో జిల్లాలో ఎన్నికల సందడి మొదలైంది.

## జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మొదటి పేజీ తరువాయి



సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం(ఎఫ్ ఎల్ ఎన్ ) కార్యక్రమాన్ని గత నెలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంబించబడిందన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాలలలో పూర్తిస్థాయిలో అమలు పరచాలని ఆదేశించారు. విద్యార్థులలో బాష, గణితంలో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణ అధికారుల సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ కార్యక్రమ నిర్వహణను సమీక్షించి పలు సూచనలు చేశారు. సోమ, మంగళ రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు, సెక్టోరల్ అధికారులు కర్ర అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు తదితరులున్నారు.



# మురుగునీటితో ప్రజలకు తప్పని తిప్పలు

## - పట్టించుకోని పంచాయితీ పాలకవర్గం

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని గద్దపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మారం గ్రామంలో మురికి కాలువలు లేకపోవటంతో ఇండ్లలోని మురికినీరు నేరుగా రోడ్డుపైకి వచ్చిచేరటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని రోడ్లకు ఇరువైపుల డ్రైనేజీ సౌకర్యం లేకపోవటంతో రోడ్డుపైని నిలిచిన మురికినీటి మూలంగా దోమల వ్యాప్తి చెందుతు ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఇండ్లవారు దుర్వాసనతో ఇబ్బందులు పడు తున్నారు. ఈ విషయంపైన గ్రామపంచాయితీ పాలక వర్గానికి ఎన్నిసార్లు చెప్పినను పట్టించు కోవటం లేదని వారు పేర్కొన్నారు. ఒక పక్క వర్షాకాలం జ్వరాల సీజన్‌కావటంతో ఈ మురికి నీటి మూలంగా గ్రామస్థులు రోగాల బారిన పడు తున్నారని అదేవిదంగా ఈ రోడ్డువెంట ప్రజలు నడవటానికి కూడ తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. ద్విచక్ర వాహన దారులు సైతం ఈ బురదనీటితో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపైన ఇప్పటికైన గ్రామ పంచాయతీ పాలక వర్గం పట్టించుకుని రోడ్డుకు ఇరువైపు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామంలో రోడ్లపైకి బురదనీరు రాకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఆర్థిక సంవత్సరం లాభాలు ప్రకటించాలి : బిఎంఎస్

## 35శాతం కార్మికులకు పంపిణీ చేయాలని:విన్నపాలు

రామగిరి-ప్రభాతవార్త



ఈ నెల 25లోపు సింగరేణి ఆర్థిక సంవత్సరం లాభాలను ప్రకటించి, కార్మికులకు 35 శాతం లాభాల వాటాను అందించాలని బిఎంఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు ఆరుకాల ప్రసాద్ ఆర్జీ3 ఏరియలోని ఓసిపి1,2ల మేనేజర్లకు విన్నతి పత్రాలను సోమవారం అందించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని బిఎంఎస్ (సింగరేణి కోల్ మైన్ కార్మిక సంఘ్) ఉపాధ్యక్షులు ఆరుకాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఏరియాలోని ఓసిపి1,2 గనుల మేనేజర్లకు 21-22 సంవత్సరం సంబంధించిన లాభాలు ఈ నెల 25 లోపు ప్రకటించాలని, అదే విధంగా కాలయాపాన చేయ్యకుండా 35 శాతం లాభాల వాటాను కార్మికులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాలను మేనేజర్లకు అందించారు. అనతరం వారు మాట్లాడుతూ 2లోపు లాభాలను ప్రకటించి, కార్మికులకు 35 శాతం లాభాల వాటాను అందించాలని, లేని పక్షంలో బిఎంఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చెప్పట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు వేణుగోపాల్ రావు, మామిడి స్వామి, విద్యాసాగర్, ఐలయ్యలున్నారు.

# ఇదేం“దారి“ద్ర్యం

## కానరాని మరమ్మతు చర్యలు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాగణం నుంచి స్కూల్ జోన్ సెంటర్ వరకు మంథని-పెద్దపల్లి ప్రధాన రోడ్డు గుంతలమయమయ్యాయి. దీంతో నిత్యం రాకపోకలు చేస్తున్న స్థానికులు, ఇతరులు అష్టకష్టాలు పడుతున్నారు. దీనికి తోడు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాంతో కొత్తగా ఈ దారి వేంట వెళ్లే ప్రయాణికులు ఏది గుంతో ఏది నీటి నిల్వో తెలియక ప్రమాదానికి గురైతున్నారు. “దారి“ద్ర్యం వేంటా వెళ్లాలంటే ఒకే బస్సు లేదా ఒకే వాహనం వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వచ్చి పోయ్యే వాహనదారులు ఇదేం “దారి“ద్ర్యం అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. గత కొద్ది రోజులుగా ఈ (“దారి“ద్ర్యం) పరిస్థితి నెలకొన్న సంబంధిత అధికారుల కానరాని మరమ్మతు చర్యలతో నిత్యం స్థానికులతో పాటు, మంథని-పెద్దపల్లి రోడ్డుపై వేళ్ళే ప్రయాణికులు ప్రాణాలను అరిచేతులో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు.

# ప్రజల ఆరోగ్యా రక్షణకే ఉచిత వైద్య శిబిరం: సర్పంచ్ పద్మ

రామగిరి-ప్రభాతవార్త



కల్వచర్ల గ్రామంలోని ప్రజల ఆరోగ్యా రక్షణ కొరకే ఉచిత వైద్యశిబిరమని గ్రామా సర్పంచ్ గంట పద్మ సోమవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామా పంచాయితీ కార్యలయం ఆవరణలో సర్పంచ్ పద్మ పర్యవేక్షణలో బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యా బృందం డెంగ్యూ, మలేరియా, క్షయ, తదితర వ్యాధులు ఉన్నవారిని గుర్తించి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. అదే విధంగా వివిధ ఆరోగ్యా సమస్యలపై ఉచిత వైద్యశిబిరంకు వచ్చిన వారికి చికిత్సలు అందించిన వారు. సంబంధిత సమస్యల నివారణకు మందులను అందించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శ్యామ్, నీలిమ, సల్మా, ఎంపిఓ కాటం భాస్కర్, సూపర్ వైజర్ కళావతి, ఏఎన్ఎంలు తార, తిరుమల, వెంకటలక్ష్మి, శారధ, ఆశా వర్కర్లు విజయ, స్వప్న, రాజలక్ష్మి, శారద, శిరీష, తదితరులున్నారు.

# గాయిత్రీ డిగ్రీ,పిజి కళాశాలలో ఫేర్‌వెల్ డే వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ,పిజి కళాశాలలో సోమవారం ఫేర్‌వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎం.కామ్ నాలుగో సెమిస్టర్ విధ్యార్థులు వీడ్కోలు సమావేశంలో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సంధర్బంగా కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విధ్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు. ఒక ఎంప్లోయి నుంచి పదిమందికి ఉద్యోగాలు కల్పించే స్థాయిలోకి ఎదగాలని సూచించారు. రాబోయే నాలుగో సెమిస్టర్ పరీక్షల్లో విధ్యార్థులు మంచి ప్రతిభ కనబరచాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ జె.రవీందర్, అధ్యాపకుల బృందం, విధ్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు, కోడెమొక్కులు చెల్లించుకుని స్వామివారిని క్యూలైన్ల ద్వారా దర్శించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# బిట్టుపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాఏర్పాటు స్థలానికి వినతి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని బిట్టుపల్లి గ్రామం ప్రధాన రహాదారి పక్కన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయటానికి స్థలం కేటాయించాలని సోమవారం గ్రామ సర్పంచ్ పోగుల సదానందంను విగ్రహా ప్రతిష్ట కమిటి సభ్యులు వినతిపత్రం అందించారు. గ్రామంలోని ప్రధానరహాదారి పక్కన విగ్రహాం ఏర్పాటు చేయటానికి గ్రామపంచాయితీ తీర్మాణం ఇవ్వాలని వారు కోరారు. అదేవిధంగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయటానికి అభిమానులు దాతలు సహాకరించాలని కమిటి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మంథని సతీష్, మంథని సదయ్య, గువ్వల రమేశ్, గువ్వల రాజమల్లు, పిట్టల సమ్మయ్య, తోట మల్లయ్య, తెలుసునూరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రెడ్ కార్యవర్గ సభ్యునిగా శశిభూషణ్‌కాచే

మంథని రూరల్ - ప్రభాతవార్త



బెసిక్ రిసెర్చ్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ (బ్రెడ్) సొసైటీ కార్యవర్గ సభ్యులుగా మంథనికి చెందిన న్యాయమూర్తి శశిభూషణ్ కాచే 2022-24 సంవత్సరాలకు ఎన్నికైనారు. ఈనెల 10న వర్చువల్‌గా జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంవత్సరం ఉమ్మడి రాష్ట్రంలో 100 ప్రభుత్వ పాఠశాలల్లో నూతన బాలల గ్రందాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కాచే తెలిపారు. దీనిలో భాగంగా తెలంగాణలో 50 గ్రంధాలయాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. మంథనికి చెందిన ప్రవాస భారతీయుడు డాక్టర్ ఆశోక్ కాచే ఆర్థిక సహాయంతో కొమురం భీం ఆసీఫాబాద్ జిల్లాలో 36, మహాబూబ్‌నగర్ జిల్లాలో 14 పాఠశాలల్లో గ్రందాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయం జరిగిందన్నారు. ఇంతవరకు ఉమ్మడి రాష్ట్రంలో 1700ప్రభుత్వ పాఠశాలల్లో గ్రందాలయాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

# ప్రజల వద్దకే ఆర్టీసీపై కళాకారులచే అవగాహన

వేములవాడ, ప్రభాతవార్త :



ప్రజల వద్దకే ఆర్టీసీ అనే కార్యక్రమంలో భాగంగా వేములవాడ బస్టాండ్‌లో సాంబయ్య కళాకారుల బృందంచే ఆర్టీసీ సేవలపై సోమవారం కళా ప్రదర్శన నిర్వహించారు. టిఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, ఎండీ సజ్జనార్, కరీంనగర్ జోన్ ఈడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు వేములవాడ బస్టాండ్‌లో కళాకారులచే ప్రదర్శన నిర్వహించినట్లు డిపో మేనేజర్ భీంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఐ వర్జిలాల్, పిఆర్‌వో శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్, అంజి, రమేష్, ఉదో ్యగులు, ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శ

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాల రామన్నపల్లెలో ఇటీవల మరణించిన కుమ్మరి దేవదాస్, వేములవాడ పట్టణంలో మరణించిన వొడ్నాల వెంకటేశ్వరరావు కుటుంబాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తెరాస సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్లు నీలం కళ్యాణి శేఖర్, పీఏసీఎస్ డైరెక్టర్ కాశ శ్రీనివాస్, కూరగాయల శేఖర్, ఆకుల సందీప్, విజయ్ యాదవ్, మహమ్మద్ సలీం తదితరులు ఉన్నారు.

# కోలాటం పోటీలను విజయవంతం చేయాలి

**- ఎల్ఎం కొప్పుల ట్రస్టు నిర్వాహకురాలు స్నేహలత**

*ధర్మపురి, ప్రభాతవార్త :*



ధర్మపురి నియోజకవర్గ స్థాయిలో తెరాస మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 22న నిర్వహించనున్న కోలాటం పోటీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని ఎల్ఎం కొప్పుల స్వచ్ఛంద సంస్థ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత అన్నారు. దసరా పండుగ సందర్భంగా మహిళలకు నిర్వహించనున్న కోలాటం సంబురాల పోటీలకు సంబంధించి ధర్మపురి మండల కేంద్రంలో సోమవారం ఆమె పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్నేహలత మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గం స్థాయి దసరా కోలాటాల సంబరాల పోటీలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దసరా పండుగ మన తెలంగాణ రాష్ట్రంలో అత్యంత సంబరంగా జరుపుకుంటారని అలాగే మహిళలు బతుకమ్మ ఆటలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారని, మహిళలందరినీ ఒకే వేదికపై తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ కోలాట పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక బతుకమ్మ పండుగ ప్రపంచ దేశాలకు సైతం తెలిసిందని పేర్కొన్నారు. ఈ నెల 22న నిర్వహించనున్న కోలాటం పోటీలను నియోజకవర్గంలోని మహిళలందరూ సెప్టెంబర్ 12 నుండి 20 వరకు తమ పేరును నమోదు చేయించుకోవాలని సూచించారు. కోలాటం పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.50 వేలు నగదు బహుమతి, ద్వితీయ బహుమతి రూ.30 వేలు, తృతీయ బహుమతి పొందిన వారికి రూ.20 వేలు అందించడం జరుగుతుందని, ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రత్యేకంగా కన్సోలేషన్ బహుమతులు పంపిణీ చేయడం జరుగుతుందని, పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## అంతర్ జిల్లా యోగాసన పోటీల్లో ప్రతిభ

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*




9వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లా యోగా పోటీల్లో నేషనల్ యోగా ట్రైనర్, నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్, బెస్ట్ నేషనల్ మాస్టర్ అవార్డు గ్రహీత యైటింక్లయిన్‌కాలనీ అల్లూరు గ్రామానికి చెందిన బాదె వెంకటేశం ప్రతిభ కనబరిచారు. తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10, 11న ఆయా వయస్సు గ్రూప్‌ల విభాగాలకు హోరాహోరీ పోటీల్లో జరిగాయి. ఈ యోగా పోటీల్లో బాదె వెంకటేశం పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించి పంజాబ్‌లో జరిగే జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. అందులో భాగంగానే ఆర్జీ 2 ఏరియాలో పని చేసే మొట్టమొదటి సీనియర్ సెక్యూరిటీ గార్డ్, అంబేద్కర్ అవార్డు గ్రహీత పానుగంటి రాజలింగం కూడా జిల్లా స్థాయి నుంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అలాగే సబ్ జూనియర్ విభాగంలో పాల్గొన్న రావుల సిద్ది గణేష్, రావుల సింధు భార్గవి, యైటింక్లయిన్ కాలనీకి చెందిన బాదె చైతన్య సుందర్ అనే విద్యార్థులు కూడా ప్రతిభ కనబరచారు. విద్యార్థులకు, యోగా మాస్టర్ బాదె వెంకటేశంలను ఎంపిపియుఎపిఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ అభినందించారు.

## ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



ఎలిగేడ్ మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన రాయనవేని శ్రీనివాస్‌ను ముదిరాజు మహాసభ మండల అధ్యక్షునిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు పిల్లి చంద్రశేఖర్ ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజులను ఐక్యం చేసి వారి సమస్యల కోసం పోరాటం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్,జూలపల్లి అధ్యక్షుడు జెట్టి సతీష్,కనుకుంట్ల స్వామి,తీగల రమేష్,జెట్టి వెంకటేశం,రాయలలేని లచ్చయ్య, సంపత్, సురేష్, సంతోష్,ముత్యం దేవయాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వివాహిత మృతి

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఇదిలాపూర్ గ్రామానికి చెందిన అక్కుల శ్యామల అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. మృతురాలికి ముగ్గురు పిల్లలు అర్చన,అక్షయ, అక్షితలు, భర్త సదయ్య ఉన్నారు. భర్త బర్ల కాపరి నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## జిల్లా గ్రంథాలయంలో సర్వసభ్య సమావేశం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



జిల్లా గ్రంథాలయంలో సర్వసభ్య సమావేశంలో పలు అంశాలను ఆమోదం తెలపడం జరిగిందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య అన్నారు. సోమవారం జిల్లా గ్రంథా లయంలో జిల్లా అధ్యక్షుడు ఆకునూరి శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. గంభీరావుపేటలో ని గ్రంథాలయంకు మూడు లక్షల విలువైన పోటీ పరీక్షల పుస్తకాలను,12లక్షల కంప్యూటర్లు,పర్నిచర్ వాటర్ కూలర్లను కొనుటకు తీర్మానం చేయడం జరిగిందన్నారు.ముస్తాబాద్‌లో భవన నిర్మాణం,జిల్లా గ్రంథాలయంలో పుస్తకాల ర్యాకులు, పర్నిచర్ కొనుగోలు చేయుటకు తీర్మానం చేయడం జరిగిందన్నారు.ఎల్లారెడ్డి పేట, బోయినిపల్లిలో భవనాలకు నిర్మాణాలకు మరమత్తులు, ఎలక్ట్రిషన్ బోర్ వేయడం వంటి అంశాలపై తీర్మానం చేయడం జరిగిందన్నారు.జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి పలు తీర్మాణాలు చేశారు.ఈ కార్యక్రమంలో డిఈవో రాధాకిషన్,వయోజన విద్యాశాఖ అధికారి ప్రతాప్,డిపిఆర్‌వో దశరథం, డిపివో రవీందర్,సభ్యులు శ్రీనివాస్, బుగ్గరెడ్డి, గ్రేడ్ 2 గ్రంథపాలకుడు శంకరయ్య,కముటం మల్లయ్య పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కార్డుల అందజేత

*ముత్తారం, ప్రభాతవార్త.*



మండలంలోని హరిపురం గ్రామంలో 30 మంది లబ్ధిదారులకు మంజూరైన ఆసరా పెన్షన్ కార్డులను సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ముఖ్య అతిథిగా జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్ హాజరు కాగా వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అప్పుడే పుట్టి శిశువు నుంచి పండు ముసలి వరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. సంక్షేమం విషయంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి బియ్యాని శ్యామల సదానందం, ఉప సర్పంచ్ కూస మౌనిక సతీష్, వార్డు సభ్యులు ఎజ్జ తిరుపతి, చెనవేన తులసి సతీష్, మునిగంటి రాకేష్, తాడూరి కిషన్ తదితరులున్నారు.

## నేడు జాతీయ నూరు పురుగుల అవగాహన సమావేశం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

జాతీయ నులి పురుగుల నివారణపై మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాప్రతినిధులకు అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి నిస్సి క్రిస్టియనా తెలి పారు. ప్రజాప్రతినిధులు,అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## ప్రపంచ శిఖరాగ్ర సదస్సుకు చిటికెనకు ఆహ్వానం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల నుండి ప్రపంచ శాంతి కొరకై నిర్వహిస్తున్న శిఖరాగ్రా సదస్సుకు సిరిసిల్ల పట్టనికి చెందిన సాహితి వేత్త డాక్టర్ చిటికెన కిరణ్‌కు ఆహ్వానం అందుకున్నారు.ఈ నెల 18 న 8వ హెచ్ డబ్ల్యూపిఎల్ సియోల్ సంస్థ అంతర్జాల ప్రపంచ శిఖరాగ్ర సదస్సులో ప్రపంచ శాంతి సాధ్యం సమావేశంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి సంస్థ అధ్యక్షుడు మ్యాన్ హీలి సందానకర్త సంస్థ నిర్వాహణ ప్రతినిధులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ ఆహ్వానం అందుకున్నందన ప్రముఖ రచయితలు శుభాకాంక్షలు తెలిపారు.

## దారి ఇలా, నడిచేది ఎలా...

**- ఐకెపి కార్యాలయంకు వెళ్లే రోడ్డు బురదమయం**
**- ఇబ్బందులు పడుతున్న మహిళలు**

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంకు వెళ్లే రోడ్డు పూర్తిగా బురదమయం అయ్యింది. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దారి పూర్తిగా బురద మయం అయ్యింది. ఐకెపి కార్యాల యాలకు వెళ్లాలంటే మహిళలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. దాదాపు ఐదేళ్ల క్రితం ఐకెపి భవనాన్ని నిర్మించగా అప్పటి నుంచి ఇప్పటి వరకు సిసి రోడ్డు నిర్మించకపోవడంతో నడవాలంటేనే భయపడుతున్నారు. దారికి ఇరువైపుల వ్యవసాయ పంట పొలాలు ఉండటంతో నీరు నిలిచి ఉంటుంది. దీంతో కార్యాలయానికి వెళ్లే మహిళా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం కార్యాలయానికి వెళ్తున్న టెండర్ బురదలో కాలు జారిపడిపోయాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఐకెపి కార్యాలయానికి వెళ్లే దారిలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



సిరిసిల్ల ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ కమిటీకి మరింత అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మార్కెట్ కమిటి అధ్యక్షుడు సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు.సోమవారం మార్కెట్ కమిటి అధ్యక్షుడు సింగిరెడ్డి రవీందర్ అధ్యక్షతన వ్యవసాయ మార్కెట్ కమిటి సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ కమిటి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి పలు అంశాలను ఆమోదం తెలుపడం జరిగిందన్నారు.ఆదాయ ఖర్చుల వివరాలు తెలుసుకున్నారు.ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ,ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,కమిటి వైస్ చైర్మన్ బైరి ప్రభాకర్,డైరెక్టర్లు రాజేశ్వరరావు, ఆనందం, మహ్మద్ షఫీ, దేవయ్య,మహేష్, జలగం అనిల్‌రావు,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన వీఆర్‌ఏలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని వీఆర్‌ఏలు నిరవధిక సమ్మె చేసిన వీఆర్‌ఏలు రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపు మేరకు సోమవారం ఛలో హైదరాబాద్‌కు బయలుదేరిన ఓదెల మండల వీఆర్‌ఏలు ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి రాజు మాట్లాడుతూ.... అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీ సాక్షిగా వీఆర్‌ఏలకు కేసీఆర్ ఇచ్చిన హామీలను నేరవేర్చ కపోవడంతో నిరవధిక సమ్మెలు చేసిన వీఆర్‌ఏలు ఆత్మహత్యలు చేసుకున్న సిఎం కేసీఆర్ ఇంత వరకు హామీలను నేరవేర్చ కపోవడంతో రాష్ట్ర వీఆర్‌ఏల సంఘం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి ఈ రోజున బయలుదేరుతున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం మండల కార్యదర్శి తాళ్ళపల్లి రాజు, రపెల్లి శ్రీనివాస్, పోతుల స్వామి, అన్వర్, రాజ్ కుమార్, భాస్కర్, మహేష్, రాములు, శ్రీనివాస్, సురేందర్, లక్ష్మణ్, సారయ్య, వీరస్వామి, కవిత తదితర వీఆర్‌ఏలు బయలుదేరారు.

## తెలంగాణ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగిన సెప్టెంబర్ 17సందర్భంగా అందుకు కృషి చేసిన సాయుధ పోరాట అమరవీరులను స్మరించుకునేందుకు ఈ నెల 15న హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో టీపీఎస్ జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు పేట భాస్కర్ అన్నారు. స్థానిక అంబేద్కర్‌నగర్‌లో జరిగిన జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక మంది త్యాగాల వల్ల సిద్ధించిన తెలంగాణలో సెప్టెంబర్ 17ను అన్ని పార్టీలు రాజకీయం చేయకుండా తెలంగాణ అభివృద్ధికి సమకరించాలన్నారు. అనంతరం కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నాయకులు కొంగర పవన్, మల్లారెడ్డి, రాజయ్య, రాజేష్, లక్ష్మణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ సరికాదు

కోరుట్ల, ప్రభాతవార్త



యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అస్లెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు కోరుట్ల నియోజకవర్గంలోని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏలేటి మహిపాల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుల అరెస్ట్‌లను ఖండిస్తున్నామని టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌ఏలు పడుతున్న ఇబ్బందుల గురించి ప్రభుత్వానికి తెలియజేయడానికి అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన యువజన కాంగ్రెస్ నాయకులను మెచ్చుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితా తెలంగాణలో ధర్నాలు చేసేవారే కనిపించారని ముఖ్యమంత్రి మన రాష్ట్రంలో వీఆర్‌ఏలు ఎందుకు ధర్నాలు చేస్తున్నారన్నారు. గత 50రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్‌ఏలు చేస్తున్న ధర్నాలు మీకు కనిపించడం లేదన్నారు. ప్రజాపాలన చేతనయితే ముఖ్యమంత్రి పదవికీ రాజీనామా చేయాలన్నారు.

## మానవత్వం చాటుకున్న ప్రవాసీయులు

కథలాపూర్, ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడ మండలం కొడుముంజ గ్రామానికి చెందిన రేగుల శ్రీనివాస్ గుండెపోటుతో ఒమాన్ మస్కట్‌తో మృతి చెందారు. జీవితం మీద ఎన్నో ఆశలతో కుటుంబ భారాన్ని తన భుజాలపై మోస్తూ అప్పులు చేసి ఎడారి దేశం ఒమన్ రాగా, గుండెపోటుతో మరణించారు. మృతుడి కంపెనీలో పనిచేస్తున్న బర్మ లింగం, కొల్లపురం రాములు, గాంధారి నరేష్, కొత్త చిన్నయ్యలకు తెలయడంతో వీరు పనిచేస్తున్న మస్కట్ మున్సిపాలిటీల్లోనితోటి ప్రవాసీయులకు విషయం వివరించడంతో శ్రీనివాస్ కుటుంబానికి అండగా నిలవడానికి మానవత్వంతో ముందుకు వచ్చారు. రాజ్ ప్రకాష్, మస్కట్ మున్సిపాలిటీ సీబ్ మబేలా క్యాంపులోని ప్రవాసీయులందరూ ఆల్ నబా, అవేర్ధ కంపెనీ, సెవెన్ బలదీయా వారి సహకారంతో రూ. 1లక్ష రేగుల శ్రీనివాస్ కూతురు పేర ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, చిన న్నయ్య, గోపాల్, శ్రీనివాస్, తిరుపతి, వేణు, లక్ష్మణ్, ఎల్లయ్య, రవి, జగన్, గంగాధర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండల ఆర్ఎంపి, పిఎంపి అధ్యక్షులుగా ఏకగ్రీవం

### డా.గూడా లక్ష్మినారాయణ ఎన్నిక

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఆర్ఎంపి, పిఎంపిల సంఘభవన అసోసియోషన్‌లో జగిత్యాల ఆర్ఎంపి,పిఎంపి జిల్లా సంఘం ఆద్వర్యంలో గొల్లపల్లి మండల కమిటీ ఆర్ఎంపి,పిఎంపి ఎన్నికలు ఆదివారం నిర్వహించారు.ఎన్నుకున్న వారిలో అధ్యక్షులుగా గూడా లక్ష్మినారాయణ,ప్రధాన కార్యదర్శిగా శాతర్ల రవి, కోశాధికారిగా సురమల్ల సతీష్‌ను ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు జుంజూరు రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గొల్లపల్లి మండల ఆర్ఎంపి, పిఎంపి అధ్యక్షులు లక్ష్మినారాయణ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ప్రతిఒక్కరికి,ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకు న్నందుకు జిల్లా కమిటీకి ధన్యవాదాములు తెలిపారు. మండల గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చినా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తూ ఇంటికి పిలువగానే వెళ్లి ప్రథమ చికిత్స అందించడం ద్వారా అనేక మంది ప్రాణాలు నిలుస్తున్నాయని, ఆర్ఎంపి, పిఎంపి వైద్యుడు అంటే గ్రామ దేవుడని గ్రామాల్లో నివసించే ప్రజలు అంటారని లక్ష్మినారాయణ అన్నారు.ఎంతో మందికి సేవలకు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించి రైతుబందు,ౖ ౖతుభీమా లాంటి పథకాలు పేద ఆర్ఎంపి, పిఎంపి వైద్యులకు కల్పించాలని అన్నారు. దీని విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లానని, అన్ని విధాలుగా ఆర్ఎంపి, పిఎంపి సోదరులకు అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు జుంజూరు రమేష్,ప్రధాన కార్యదర్శి ఐలేనేని రాజేశ్వర్ రెడ్డి,కోశాదికారి ఆకుల నాగరాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రావు, అధికార ప్రతినిధి ఎండబెట్ల ప్రసాద్, ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు పాల్గొన్నారు.

## నేడు భారతీజ జనతా యువమోర్చ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

భారతీయ జనతా యువమోర్చ కోరుట్ల నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నేడు పట్టణంలోని నరేంధర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 2గం.లకు నిర్వహించనున్నట్లు బిజెవైఎం రాష్ట్రకార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి సమావేశానికి బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రెంటం జగదీష్‌తో పలువురు ముఖ్య నేతలు పాల్గొననున్నారాని తెలిపారు. తెలంగాణ విమోచన దినోత్సవం కోరుట్ల నియోజకవర్గంలో క్షేత్రస్థాయి బలోపేతానికి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా చేపట్టబోయే కార్యక్రమాల గురించి పార్టీ బలోపేతానికి చేపట్టబోయే కార్యక్రమాల గురించి పార్టీలో 18సం.ల యువకుల సభ్యత్వం గురించి చర్చించనున్నట్లు తెలిపారు. కాగా ఇట్టి సమావేశానికి మండల, పట్టణ అధ్యక్షులు పూర్తి స్థాయి కమిటి సభ్యులు, జిల్లా బాధ్యలు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు ఆరెస్ట్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ప్రభుత్వం సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ విఆర్‌ఎలు గత కొన్ని రోజులుగా నిరవధికంగా దీక్ష చేపట్టిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ ఆధిష్టానం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్న తరుణంలో పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులను మెట్‌పల్లి పోలీసులు సోమవారం ముందస్తు ఆరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఆరెస్ట్ అయిన వారిలో యూత్ కాంగ్రెస్ నాయకులు జెట్టి లక్ష్మణ్, పర్రె కైలాస్, ఆనంద్, తదితరులున్నారు.

## పెద్దవాగు బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే మొదలు పెట్టాలి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని చౌలమద్ది గ్రామంలోని పెద్దవాగు బ్రిడ్జిని సోమవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా బిజెపి నాయ కులు డా.జెఎన్. వెంకట్, , మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్ పాల్‌రెడ్డిలు మాట్లా డుతూ 12సం.ల క్రితం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా వ్యవహరించిన కెసిఆర్ పెద్దవాగు బ్రిడ్జ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించగా 2012లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విదానయసాగర్‌రావు శంఖుస్థాపన చేసినటువంటి బ్రిడ్జ నిర్మాణం సుమారు 10సం.లు దాటినప్పటికి నిర్మాణం కాకపోవడం వల్ల చౌలమద్ది గ్రామస్థులు ,రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారాన్నారు. ప్రతి సంవత్సరం రెండు నుండి మూడు లక్షలు వెచ్చించి తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేసినప్పటికి పెద్దవాగు ఉధృతి వల్లరోడ్డు ఎప్పటికప్పుడు కొట్టుకుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి బ్రిడ్జ నిర్మాణంను త్వరితగతిన చేపట్టాలని లేని పక్షంలో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉపసర్పంచ్ పుడుకారం వెంకటేష్, బిజెపినాయకులు సదాశివ్, మారు జనార్ధన్‌రెడ్డి, కొండ్రికర్ల ఉపసర్పంచ్ గంటా రాజేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, జగ్గాసాగర్ ఎంపిటిసి బోగ వందన గంగాధర్, జంగిటి శ్రీధర్, విజయ్, సత్యనారాయణ,పాల్గొన్నారు.

## విద్యార్థి నేతల ఆరెస్ట్ అప్రజాస్వామికం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

విద్యార్థుల ఫీ రియంబర్స్‌మెంట్, పెండింగ్, స్కాలర్‌షిప్‌ల తక్షణ విడుదల కోసం అసెంబ్లీ ముట్టడికి అప్రజాస్వామికంగా తరలివెళ్తున్న విద్యార్థి జన సమితి, యువజన సమితి నాయకుల్ని పోలీసులు ఆరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని టిజెఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి కంతిమోహన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళడానికి కోసం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న విజెఎస్, వైజెఎస్ నేతల్ని రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు అదుపులోకి తీసుకోవడం కెసిఆర్ నిరంకుశపాలననకు నిదర్శనమన్నారు. యూనివర్సిటీలకు, గురుకుల హస్టళ్ళకి పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లుల్ని వెంటనే విడుదల చేయడంతో పాటు నిరుద్యోగ భృతిపై ప్రకటన చేయాలన్నారు. ఇప్పటికైనా విద్యార్థి నేతలైన నిజన రమేష్, నారాబోయిన కరణ్, ఎర్ర వీరన్న, రవికుమార్ నాయక్, జిల్లాపల్లి దిలిప్, కంతి రమేష్‌మధు, మహబూబ్ పాషాలను పోలీసులు స్వచ్ఛదంగా వదిలిపెట్టి ఆధికార పార్టీ నాయకులకు అండగా ఉండడం మానేయాలని సూచించారు.

## బాలామృతం పంపిణీ చేసిన సర్పంచ్ బోయిని కొమురయ్య

తిమ్మాపూర్,ప్రభాతవార్త :

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నారులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, బలామృతం, కోడి గ్రుడ్లను సర్పంచ్ బోయిని కొమురయ్య అందజేశారు. బలహీనంగా ఉన్న చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

# పుట్టమధుకు ఓనమాలు నేర్పింది దుద్దిళ్ల కుటుంబమే

### పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల కొమురయ్య




పెద్దపల్లి, ప్రభాతవార్త:

జడ్పీ చైర్మన్‌గా ఉన్న పుట్టమధుకు రాజకీయ ఓనమాలు నేర్పింది దుద్దిళ్ల కుటుంబమేనని పెద్దపల్లి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఈర్ల కొమురయ్య అన్నారు.సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై పుట్టమధు చేసిన వాఖ్యలను ఖండించారు. జడ్పీటీసీగా, జడ్పీ చైర్మన్‌గా పుట్టమధు మంథనికి, పెద్దపల్లి జిల్లాకు ఒరగబెట్టిందేమీ లేదని ధ్వజమెత్తారు. న్యాయవాద దంపతుల హత్య కేసులో పుట్టమధు, ఆయన మేనల్లుడు బిట్టు శ్రీను ప్రధాన నిందితులూ ఉన్నారని ఆరోపించారు. న్యాయవాద దంపతుల పాశవిక హత్యల వెనుక ఎవరెవరున్నారో మంథని ప్రజలకే కాకుండా యావత్‌రాష్ట్రమంతా తెలుసని, పుట్టమధుకు దమ్ముంటే తనకు తానుగా సిబిఐ ఎంక్వైరీకి హాజరై తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో టిఆర్ఎస్ నాయకులంతా బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ అక్రమ దందాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల దందాలో బలహీన వర్గాలకు చెందిన హరీష్‌గౌడ్ అనే యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడని, అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటివరకు బాధిత కుటుంబాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరుకంటి చందర్ పరామర్శించిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. టీఆర్ఎస్‌లో బహుజన నాయకునిఆ చలామణి అవుతున్న పుట్టమధుకు కోట్లాది రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలందరికీ తెలుసన్నారు. ఇసుక, మట్టి ఇతర అనేక దందాలతో అక్ర మార్జనకు పాల్పడుతున్న పుట్టమధుకు శ్రీధర్‌బాబుపై మాట్లాడే నైతికత లేదన్నారు. మరోసారి అవాకులు చెవాకులు పేలితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ భూషణవేణి రమేష్‌గౌడ్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎస్‌కె అక్బర్ అలీ, పెద్దపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లగొండ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్య దర్శులు ఎస్‌పి రాజయ్య, ఎస్‌కె సర్వర్‌పాష, జిల్లా కార్యదర్శి పిఎస్ విజయ్‌కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు వేముల రాజు, నాయకులు సూత్రపు పరమేశ్వర్, రవి తదితరులున్నారు.

## నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి జాయింట్ కో కన్వీనర్ సదాశివ్‌కు సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి జాయింట్ కో కన్వీనర్‌గా నియమకమైన పట్టణానికి చెందిన గుంటుక సదాశివ్‌ను కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి డా.జెఎన్.వెంకట్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు సోమవారం పూలమాలల, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి డా.జెఎన్.వెంకట్ మాట్లాడుతూ సదాశివ్‌ను కో కన్వీనర్‌గా చాలా ఆనందదాయకమని రాబోవు రోజుల్లో పార్టీ కోసం ఆహర్నిషలు శ్రమించి విజయపథంలో దూసుకుపోయే విధంగా శ్రమించాలని కోరారు. అనంతరం సదాశివ్ మాట్లాడుతూ పార్టీ కోసం ప్రతి కార్యకర్తను కలుపుకుపోతూ పార్టీ బలోపేత దిశగా రాష్ట్రంలో, కేంద్రంలో పార్టీని ఆధికారంలోకి తీసుకరావడానికి శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. అలాగే పట్టణ, మండల అధ్యక్షులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జెఎన్.సునీతా వెంకట్, రాష్ట్రకార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా నాయకులు పూదరి అరుణ, మారంపల్లి శ్రీను, నరేంధర్‌రెడ్డి, మన్నె గంగాధర్, సుఖేందర్‌గౌడ్, యూసుఫ్‌నగర్ సర్పంచ్ తుకారాంగౌడ్, మండల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్రయ్య, విజయ్, రాజ్‌పాల్‌రెడ్డి, సత్తన్న, బొడ్ల రమేష్, దొనికెల నవీన్, ఆర్మూర్ రంజిత్, బాలు, గంప శ్రీను, సుదర్శన్, సంకు నరేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల్లో శునకం మృతి, చావు అంచుల్లో వానరం

### గాయాలైన వానరాన్ని చూసి చలించి, రక్షణ కల్పించిన గ్రామస్థుడు

### వాహనదారుల నిర్లక్ష్య డ్రైవింగ్‌తో రెండు సంఘటనలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో ఆదివారం రోజున జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మూగజీవాలు తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్న సంఘటన పలువురిని కంటతడి పెట్టించాయి. చిన్న ముల్కనూర్ బస్టాండు సమీపంలో తన పిల్లతో రోడ్డు దాటబోతున్న తల్లి కోతిని ఓ లారీ ఢీ కొట్టడంతో కోతికి తీవ్ర గాయాలైనప్పటికి తన పొట్ట కింద భాగంలో ఉన్న పిల్ల కోతిని మాత్రం కాపాడుకోగలిగింది. కానీ తాను బతికే పరిస్థితిలో లేక చావుతో పోరాటం చేస్తుంది. ఈ హృదయవిధారక సంఘటన చూసి చలించిన యువకుడు పైడిపెల్లి వెంకటేష్ వెంటనే చికిత్స నిమిత్తం తల్లి, పిల్ల కోతులను చిగురుమామిడిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్ళినా లాభం లేదని డాక్టర్ చెప్పడంతో చేసేది ఏమీ లేక తన వ్యవసాయ పొలం వద్దకు వాటిని తీసుకొని పోయి రక్షణ ఏర్పాటుచేశాడు. తల్లి కోతి మాత్రం చావుతో పోరాటం చేస్తూనే ఉన్నది. పిల్ల కోతి తల్లిని అలానే పట్టుకొని రోదిస్తుంది. ఇక మరో ఘటన చిగురుమామిడిలోని కొత్త పెట్రోల్ బంక్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొని శునకం మరణించింది. తోటి శునకాలు మరణించిన శునకం వద్ద బోరున విలపిస్తున్న తీరు పలువురిని కంట తడి పెట్టించాయి. కేవలం వాహనదారుల నిర్లక్ష్య డ్రైవింగ్‌కు నిదర్శనం ఈ రోజు రెండు మూగజీవాలలు బలైపోయాయి. అందుకే వాహనదారులారా మీరు మెదడు ఉన్న మనుషులు, మేము మెదడు లేని జంతువులం, మమ్మల్ని కాపాడండి అని రోదిస్తున్నాయి.

## పెరిగిన పాల ధరలు

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

పాల ధరలు పెరిగాయి..కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ నుంచి కొనుగోలు చేసే పాల ప్యాకెట్ ధరలు లీటరు ఒక్కంటికి రూ.2 చొప్పున ఈ నెల 16(బిల్లింగ్) నుంచి పెంచుటకు నిర్ణయించినట్లు డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. పాల కొనుగోలు ధరలు, రవాణా చార్జీలు, ప్యాకింగ్ మెటీరియల్, విద్యుత్ చార్జీలు, డిజిల్ ధరలు గణనీయంగా పెరిగినందున తప్పనిసరి పరిస్థితిలో అన్ని రకాల పాలపై లీటరుకు 2 రూపాయల ధరల పెంపును అమలు చేస్తున్నట్లు తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## అభిమానుల మధ్య టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడి జన్మదిన వేడుకలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలో ఆదివారం రోజున టీఆర్ఎస్ పార్టీ శ్రేణల ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని జన్మదిన వేడుకలను అభిమానుల మధ్యన ఘనంగా నిర్వహించారు. అనంతరం తమ నాయకుడి పేరు మీద స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మంకు శ్రీనివాస్‌రెడ్డి, కల్వల రాజేశ్వర్‌రెడ్డి, కరివేద మహేందర్‌రెడ్డి, పెద్దపల్లి అరుణ్‌కుమార్, మిట్టపల్లి మల్లేశం, మెడబోయిన తిరుపతి, సుద్దాల ప్రవీన్, బోయిని శ్రీనివాస్, జక్కుల రవీందర్, ముక్కెర సదానందం, పన్యాల నాగిరెడ్డి, ఒంటెల కిషన్‌రెడ్డి, అన్మాండ్ల సత్యం, పెనుకుల తిరుపతి, యాళ్ళ జనార్ధన్‌రెడ్డి, బెజ్జంకి రాంబాబు, సిద్దెంకి రాయమళ్ళు, చెప్యాల నారాయణరెడ్డి, చెప్యాల శ్రీనివాస్, చింతపూల అంజయ్య, పిల్లి వేణు, కనగండ్ల అఅజేయ్, పోతరవేని శ్రీనివాస్, బోయిని సదయ్య, బోయిని మనోజ్, వంతడ్పుల దిలీప్ కుమార్, బుర్ర తిరుపతి, పీచు నరెందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత దినోత్సవం విజయవంతం చేయాలి

### - ఎంపిపి

వీణవంక, ప్రభాత వార్త:



జాతీయ సమైక్యత దినోత్సవం విజయవంతం చేయాలని ఎంపిపి ముసిపట్ల రేణుక అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ముసిపట్ల రేణుక అధ్యక్షతన జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ సమైక్యత దినోత్సవం నియోజకవర్గ స్థాయిలో ప్రజలతో ర్యాలీలు నిర్వహించే సన్నాహక సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహించుటకు తగు సూచనలు, ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కె. శ్రీనివాస్, తహశీల్దార్ రాజయ్య, ఎస్ఐ శేఖర్ రెడ్డి, ఏపిఎం కొమురయ్య, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిల్లాలో పోటాష్ కొరత లేకుండా చూడాలి

### -సింగిల్ విండో మాజీ చైర్మెన్ మహేంధర్‌రెడ్డి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

జిల్లాలో పోటాష్ కొరత లేకుండా చూడాలని జెడిఎకు సింగిల్ విండో మాజీ చైర్మెన్ , కాంగ్రెస్ నాయకుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరి చెరుకు, పసుపుకు పోటాష్ అవసరం ఎక్కువగా ఉంటుందని కాగా జిల్లాలో ఎక్కడ కూడా పోటాష్ అందుబాటులో లేదని తక్షణమే పోటాష్ తెప్పించి రైతులకు అందజేయాలని కోరారు లేని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన అందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాసరిబాబు, అల్లూరి సురేంధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

వీర్నపల్లి, ప్రభాతవార్త:




ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్‌కుమార్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ నెల 14 నుంచి 16 వరకు కరీంనగర్‌లో జరిగే సమావేశాలకు విద్యార్థులు, మేధావులు హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కారు విద్యావ్యవస్థపై నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాషువా, విష్ణువర్ధన్, ఆదర్శ్, అభిలాష్, హారోణ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి కోసం విద్యుత్ సంస్కరణలు?

**ఏ పెద్దల మెప్పుకోసం కేంద్ర నిర్ణయాలు?**
**చేతి వృత్తులను దెబ్బతీసేందుకు కుట్ర**
**బండి సంజయ్ యాత్ర ఎందుకూ?**
**తెలంగాణలో అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల రద్దు కోసమా?**
**కేంద్రానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ సూటి ప్రశ్న**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఎవరి కోసం విద్యుత్ సంస్కరణలు ప్రవేశపెడుతున్నారని రాష్ట్ర యస్‌సి సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతులు, వెనుకబడిన వర్గాలు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలు చేతి వృత్తులపై ఆధారపడి జీవనం సాగించే వారి ప్రయోజనాలు దెబ్బతీ యడంలో భాగమే అన్నారు. ఎల్ఐసి, రైల్వే ,టెలిఫోన్ రంగాలను ప్రైవేట్ పరం చేస్తు వస్తున్న కేంద్రం, వ్యవసాయ రంగం, కోళ్ల పరిశ్రమ, చిన్న తరహా పరిశ్రమలపై ఆధారపడి జీవనం చేసుకొనే వారిని కూడా వదలటం లేదని ఆరోపించారు. ఏ పెద్దల మెప్పుకోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసు కుంటుంద న్నారు. తెలంగాణ డిస్కంలకు ఏపి జెన్కో ఏపి పునర్విభజన చట్టం ప్రకారం విద్యుత్ సరాఫరా చేసినట్లు కేంద్రం చెబు తున్న మాటల్లో వాస్తవం లేదన్నారు. దేశ చరిత్రలోనే తొలి సారిగా వ్యవసాయ రంగానికి తెలంగాణ ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరాఫరా చేస్తుందని మంత్రి కొప్పుల గుర్తు చేశారు. కొత్తగా విద్యుత్ చట్ట సవరణ బిల్లు ద్వారా రాష్ట్రాల హక్కులను హరిస్తుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణ యాలు తీసుకుంటుందని మంత్రి ఆరోపించారు.



**బండి పాదయాత్ర ఎందుకు?**

బిజెపి నేత బండి సంజయ్ చేస్తున్న పాదయాత్ర దేనికోసమని సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల రద్దు కోసం అయి ఉంటుందని ఆయన ఎద్దేవా చేశారు. బిజెపి పాలనలో ఉన్న రాష్ట్రాలలో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, కెసిఆర్ కిట్, అమ్మవడి, అన్నింటికి మించి రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలు లేకపో వడంతో అక్కడి ప్రజలు బిజెపి నేతలను నిలదీ స్తుండటంతో తట్టు కోలేకనే ఇక్కడ కూడా ఎత్తి వేయాలన్నది ఆ పార్టీ వ్యూహం అయి ఉండొచ్చ న్నారు. ఇప్పటికే మూడు సార్లు పాదయాత్ర జరిపిన ఆయన గాని ప్రచార పటాటోపంతో పబ్లిసిటి కోసం ఢిల్లీ నుండి తరలి వస్తున్న నేతలు ఇక్కడి ప్రజలకు ఏమి చేస్తారు అన్నది చెప్పలేక పోయారని ఆయన ఎత్తి పొడిచారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అన్ని రంగాలకు విద్యుత్ అందించడంతో పాటు దేశంలోనే ఎక్కడాలేని విధంగా వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసేందుకే బండి పాదయాత్ర జరుగుతు న్నట్లుందన్నారు. అందుకే ప్రధాని మోడి సొంత రాష్ట్రం తరహాలోనే తెలంగాణలో మోటర్లకు మీటర్ల సంస్కరణల అమలుకు ప్రజలపై ఒత్తిడి తెచ్చేందుకు బండి పాదయాత్ర అసలు సారాంశం అని ఆయన పేర్కొన్నారు.

## డబుల్ రోడ్డు వేశారు, మా ఇండ్లు మురికి నీట ముంచారు

**టిజెఎస్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి**

*బుగ్గారం,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో డబుల్ రోడ్డు వేశారు, మా గ్రామ ఇండ్లన్నీ లోతట్టు ప్రాంతాలను చేసి మురికి నీట ముంచారు అని బుగ్గారం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జన సమితి జిల్లా శాఖ అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. బుగ్గారం ఊరు సమస్యల వలయంలో నలిగి పోతుందని, పట్టించుకునే నాథుడులేదని సోమవారం ఆయన నిజా నిజాలతో నిత్య ప్రకటన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు ఫీట్లు లోతు త్రవ్వి నిర్మించాల్సిన డబుల్ రోడ్డు పనులు లోతు త్రవ్వకుండానే చేపట్టి ప్రజల నివాస గృహాలను లోతట్టుకు చేర్చారని వివరించారు. నాణ్యతా లోపంతో నిర్మాణ పనులు జరిగాయని, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. లోతట్టుకు వచ్చిన నీటి ద్వారా అనారోగ్య పాలై, డ్రైనేజి లేక కరెంట్ మోటర్లు బిగించి పైపులతో మురికి నీటిని, వర్షపు నీటిని ప్రజలే స్వచ్ఛందంగా తరలించుకుంటున్నారని తెలిపారు. నిర్మాణ పనులు నిబంధనలకు విరుద్ధంగా నాణ్యతా లోపంతో చేశారని రోడ్లు, భవనాల శాఖ జగిత్యాల జిల్లా అధికారులకు గత జూన్16న తాను చేసిన పిర్యాదుకు మూడు నెలలు పూర్తి అవుతున్నా నేటికి ఉన్నతాదికారులు విచారణకు రావడంలేదని మండిపడ్డారు. రోడ్డుకు ఇరుప్రక్కల డ్రైనేజి లేక అధిక వర్షాల నీటితో ఇండ్లన్నీ మునిగిపోయిందని, జెసిబి తో త్రవ్వకాలు జరిపి నీటిని తరలించావలని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అదికారులను కోరారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ బుగ్గారం గ్రామం అభివృద్ధికై ప్రత్యేకంగా దృష్టి సారించి నిధులు మంజూరు చేసినా నాణ్యతాలోపాల వల్ల ప్రజలకు నష్టం కలుగుతుందని చుక్క గంగారెడ్డి అన్నారు.

## ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా వాట్సాప్ గ్రూప్‌ను వాడుకోవాలి

**- సిఐ**

*వీణవంక, ప్రభాత వార్త:*



యువత ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా వాట్సాప్ గ్రూప్‌లను వాడుకోవాలని జమ్మికుంట రూరల్ సిఐ సురేష్ అన్నారు. సోమవారం వీణవంక పోలీస్ స్టేషన్‌లో యువతకు వాట్సాప్ వినియోగంపై ఎస్ఐ శేఖర్ రెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా హాజరై సిఐ సురేష్ మాట్లాడుతూ... యువకులు వాట్సాప్ గ్రూప్‌లలో సందేశాలను ఎవరు కించపరిచే విధంగా పెట్టవద్దని సూచించారు. ఏ సందేశమైన ఏ రాజకీయ పార్టీని కించపరిచే విధంగా ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా ఉండేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రూప్‌లలో చాటింగ్ ద్వారా ఇతరులకు ఇబ్బంది కలిగితే వారు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు పోలీస్ స్టేషన్ ద్వారా ఎన్ఓసి ఇవ్వడం జరుగుతుందని, చిన్న పిటి కేసు నమోదు అయితే ఉద్యోగానికి అర్హత కోల్పోతారని వివరించారు. గ్రూప్‌లలో లింక్ ఒపెన్ చేస్తే డాటా ఫ్రీ వస్తది అనే లింకులు ఓపెన్ చేయడం ద్వారా మీ డాటా మొత్తం సైబర్ నేరగాళ్ళు చెంతకు చేరుస్తుందని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని యువకులకు సూచించారు. అలాంటి లింకులను ఎవరు కూడా గ్రూప్‌ల్లో షేర్ చేయకూడదని హెచ్చరించారు. గ్రామాల్లో యువకులు చెడు అలవాట్లకు బానిస కాకుండా చూసుకోవాల్సిన అవసరం అందరిపైనా పిల్లల తల్లి తండ్రులపై ఉంటుందని, ఎటువంటి సమాచారం పోలీసులకు తెలియజేస్తున్నట్లు అయితే తుదిలోనే అరికట్టవచ్చని ఆయన సూచించడం జరిగింది.

## నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి, రవాణా కోసం చేపట్టాల్సిన ప్రణాళికలపై సమీక్ష

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి ఆర్జీ 1 ఏరియాకు సంబంధించి నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి, రవాణా కోసం చేపట్టాల్సిన ప్రణాళికల గురించి క్వాలిటీ డిపార్ట్‌మెంట్, జిడికె ఓసిపి 5 అధికారులతో ఏరియా జిఎం కల్వల నారాయణ సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసిపి 5 నుంచి ఉత్పత్తి అవుతున్న బొగ్గు నాణ్యత ప్రమాణాలు పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. నాణ్యమైన బొగ్గు రవాణా కోసం చేపట్టాల్సిన ప్రణాళికలు, బొగ్గు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ బొగ్గు రవాణా చేయాలని, బొగ్గులో సేల్ శాతం తగ్గించి నాణ్యమైన బొగ్గు రవాణా కోసం ప్రణాళికలు, గనుల నుంచి వచ్చే బొగ్గు నాణ్యత ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై ఆయన చర్చించారు. సమావేశంలో డిజిఎం క్వాలిటీ అమరేందర్ రెడ్డి, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, మేడిపల్లి మేనేజర్ గోవింద రావు, అనిల్ గబాలే, ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.వి.రావు, సర్వే అధికారి అలీ తదితరులున్నారు.

## టిపిసిసి సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీగా పోలు మహేష్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

టిపిసిసి సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీగా పోలు మహేష్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఐఎన్‌టియుసి సెక్రటరీ



జనరల్, టిపిసిసి అధికార ప్రతినిధి బి.జనక్ ప్రసాద్ టిపిసిసి సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీగా పోలు మహేష్‌కు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తనను టిపిసిసి సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీగా నియమించినందుకు పోలు మహేష్ ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, టిపిసిసి అధికార ప్రతినిధి బి.జనక్ ప్రసాద్‌కు, సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

## నేడు యూయస్పిసి ఛలో అసెంబ్లీ

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*

విద్య, ఉపాధ్యాయ సమస్యల పరిష్కా రానికి గాను నేడు యూయుఎస్పిసి ఆధ్వ ర్యంలో చేపట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఉపా ధ్యాయల సంఘాల పోరాట సమితి జిల్లా నాయకులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భువనేశ్వర్, తులసి ఆగమయ్య, సంగనంబట్ల రవీందర్, బెజ్జారపు మురళీలు పిలుపునిచ్చారు. ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్, మోడల్ స్కూల్స్, కెబివిపిలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలతో సహ అన్ని యాజామాన్యాల ఉపాధ్యాయల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడంతో పాటు 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయుల అప్పీల్స్ అన్నింటిని పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు హెల్త్‌కార్డులు అందజేసి నగదు రహిత వైద్యం అందించాలని, వేసవి సెలవుల్లో ఎస్సిఇఆర్టీ క్లాసులు, పరీక్షలు తదితర విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఎఫ్ఆర్ 82 ప్రకారం ఇఎల్స్ ప్రిజర్వ్ చేయాలని, వేతనాలను నెల మొదటి తేదిన విడుదల చేయాలని, సప్లమెంటరీ బిల్లులను వెంటనే జాప్యం లేకుండా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## ఇరుగ్రామాల మధ్య సరిహద్దు సమస్య పరిష్కారానికి కలెక్టర్‌కు ఫిర్యాదు

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*




మండలం లోని కొనరా వుపేట-కొండ్రికర్ల గ్రామాల మధ్య నెలకొన్న సరిహద్దు సమస్య పరిష్కా రించాలని కొన రావుపేట విడిసి ఆధ్వ ర్యంలో జగిత్యాల ప్రజావాణి జిల్లా కలెక్టర్ రవికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఇరు గ్రామాలకు రెవెన్యూ ఒకటే కావడంతో....చెరువు, సాగు విషయంలో కొండ్రికర్ల గ్రామస్థులు కొనరావుపేట గ్రామస్థులపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారాని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇరు గ్రామాలకు న్యాయం జరిగే విధంగా సమస్య పరిష్కారించాలని కోరారు. అలాగే గ్రామానికి శాశ్వత ప్రతిపాదికన ఎమ్ఎంను నియమించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో...విడిసి అధ్యక్షుడు జక్కని పరందాం, రాజగౌడ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా ఎలక్ట్రికల్‌లో షాక్ ఇస్తున్న అధికారులు

**- రామగుండంలో తవ్విన కొద్ది అవినీతి !**

**- ఫోల్స్ టెండర్‌లో కోట్ల అవినీతి ?**

**- మిషన్ భగీరథ కన్వర్షన్లలో కోట్లు మింగారు**

**- విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర పాలక సంస్థలో అవినీతికి తావు లేకుండా పోయింది. మున్సిపల్‌లోని ఏ శాఖలో చూసిన అవినీతి, అక్రమాలు విరివిగా జరుగుతున్నాయి. రామగుండం బల్దియాలో జరుగుతున్న ఈ అవినీతికి అడ్డుకట్ట వేయరా అని యువకులు నిలదీస్తున్నారు. సంబంధిత అధికారులకు, మంత్రిత్వ శాఖ బాధ్యులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇటీవల కాలంలో అవినీతి వట వృక్షంలా పెరిగింది. గడిచిన రెండు, మూడు సంవత్సరాల కాలంలో ఈ అవినీతికి అంతం లేకుండాపోయింది. 2021-22 సంవత్సరం పాటు కరెంట్ ఫోల్స్ సరఫరా చేయడానికి కరీంనగర్‌కు చెందిన ఒక కాంట్రాక్టర్‌తో 50లక్షల రూపాయలకు ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం సదరు కాంట్రాక్టర్ 357 కరెంట్ ఫోల్స్ సరఫరా చేయాలి. అయితే ఈ కాంట్రాక్టర్ రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఎక్కడ ఎవరికి అప్పగించారు అనే రికార్డు లేదు. ఆ కాంట్రాక్టర్ నుంచి వచ్చిన 357 కరెంట్ ఫోల్స్ ఏఏ డివిజన్లలో వాడారు అన్న సమాచారం కూడా లేనట్లు తెలుస్తుంది. ఈ ఒక్కటి మాత్రమే కాకుండా అంతకు ముందు కూడా కరీంనగర్‌కు చెందిన ఎస్ఆర్ఎం కన్‌స్ట్రక్షన్‌కు 50లక్షల రూపాయలతో 480 ఫోల్స్ సరఫరా చేయడానికి అగ్రిమెంట్ చేశారు. అదీకూడా అంతే ఎప్పుడూ ఎంత సరఫరా చేశామే రికార్డు లేనట్లు తెలుస్తుంది. అంతకు ముందు శ్రీనివాస ఎలక్ట్రిక్ అనే కాంట్రాక్టర్‌కు 20లక్షల రూపాయలతో టెండర్ ఇచ్చారు. ఇవన్నీ దేనికి సరైన రికార్డులు ఉండవు. ఇది రామగుండం కార్పొరేషన్‌లో అసలు సంగతి.

**ఎల్ఇడి కన్వర్షన్లలో కూడా భారీ అవినీతి...**

రామగుండం బల్దియాలో ఎలక్ట్రికల్ నూతనంగా వచ్చిన ఎల్ఇడికి మారారు. అప్పటి వరకు వినియోగంలో ఉన్న కోట్లాది రూపాయల మెటిరియల్ ఏమైనట్లు అనేది ఇక్కడ మిలియన్ డాలర్ల ప్రశ్న. 2018 తరువాత రామగుండం కార్పొరేషన్ వాటర్ సరఫరా పద్ధతి పూర్తిగా మారింది. అప్పటి వరకు గోదావరి నది నుంచి అక్కడ ఒక పెద్ద పంప్ హౌస్ ఉండేది. ఆ పంపుల ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లకు తాగునీటిని సరఫరా ఉండేది. గోదావరి నది నుంచి 1350 హెచ్‌పి సామర్థ్యం గల పంపులను 24గంటల పాటు మోటార్లను నడిపించి శారదానగర్‌లోని వాటర్ ట్యాంక్ నింపి ఆ ముఖ్యమైన ట్యాంక్ నుంచి ఇతర ట్యాంక్‌ల ద్వారా మున్సిపల్‌లోని కాలనీలకు తాగునీటిని సరఫరా చేసేది. మరి మిషన్ భగీరథ పద్ధతి వచ్చాక మున్సిపల్ పంప్‌హౌస్‌లు బంద్ చేశారు. మిషన్ భగీరథ వాడే నీటి ట్యాంక్లు నింపుతారు. ఆ నీరు నేరుగా కాలనీలలోని ప్రజలకు సరఫరా చేస్తున్నారు. మరి లక్షల కోట్ల రూపాయల విలువైన మోటార్లు ఏమి చేశారు ? అత్యంత ఖరీదైన ఈ మోటార్లు మాత్రమే కాదు... ఇంకా విలువైన ఎలక్ట్రికల్ సామాను ఏమయింది ?



ఇందులో ఒక్క చౌక్ ఖరీదు 5వేల రూపాయలు. లైడూమ్ ధర 7వేల రూపాయలు ఇలా వందలాది చౌకులు, వందలాది డూమ్‌లు అప్పటి వరకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వెలిగిన లైట్లు పాత ఎలక్ట్రికల్ సామాను ఏమయింది ? ఇదంతా లక్షల రూపాయలు కాదు... కోట్ల రూపాయల విలువ ఉంటుంది. ఇంత విలువైన సామాను ఏమైంది అన్న అనుమానాలు సంబంధిత నాయకులకు ఉత్పన్నం కాకపోవడం అనేక అనుమానాలకు దారి తీస్తుంది. ఈ విషయంలో సంబంధిత అధికారులు ఇప్పటికైనా పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

**విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలి**

**- మద్దెల దినేష్, సిపిఐ నగర కమిటీ కార్యదర్శి**



రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న ఇంత పెద్ద అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ అధికారులచే విచారణ జరిపించాలి. అవినీతికి పాల్పడిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలి. ఈ విషయాన్ని రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులకు, రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, మంత్రి కెటిఆర్‌కు ఫిర్యాదు చేస్తాం.

**విచారణ జరిపించకపోతే ఆందోళనలు**

**- బొంతల రాజేష్, కార్పొరేటర్, కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు**



నగర పాలక సంస్థలో అవినీతి అక్రమాలు విపరీతంగా జరుగుతున్నాయి. పారదర్శకంగా ఉండాల్సిన అధికారులు అవినీతికి పాల్పడటం దురదృష్టకరం. ఈ అక్రమాలపై విచారణ జరిపించకపోతే కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆందోళనలు చేస్తాం.

# నిర్లక్ష్యానికి నిదర్శనం కోట్టుకుపోయిన డ్రైనేజి

**-వదర ఉధృతికి కూలిన మురికి కాలువ గోడ**

**-ప్రజాధనం దుర్వినియోగం**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

అధికారులు,పాలకుల నిర్లక్ష్యానికి ప్రజల ధనం దుర్వినియోగం అవుతుందని ఉదహరణగా వరద ఉధృతికి కోట్టుకుపోయిన ఈ డ్రైనేజి నిలుస్తుంది.జనరల్ నిధులు 18లక్షల వ్యయంతో డ్రైనేజి,కల్వర్టు నిర్మాణం రెండు నెలల క్రితం చేపట్టిన అధికారులు సగం పనులు పూర్తి వదిలి పెట్టారు.వినాయక చవితి దసర పండుగల తరువాత పూర్తి చేస్తామని అనుకున్న అధికారుల అంచనాను భారి వర్షాలు తారు మారు చేశాయి. పట్టణంలోని శాంతినగర్ ప్రధాన రహదారిలో డ్రైనేజి పనులు దక్కించుకున్న సదురు కాంట్రాక్ట్ నాసిరకం పనులు చేపట్టినప్పటకి పర్యవేక్షించే అధికారులు అటువైపు కన్ను ఎత్తి చూడలేదు దింతో మూడు రోజులుగా కురుస్తున్న భారి వర్షాలకు డ్రైనేజి గోడ కాస్తా కోట్టుకపోయింది.అధికారుల కాంట్రాక్టల నిర్లక్ష్యానికి లక్షల నిధులు వదర పాలయ్యాయి.డ్రైనేజి కొట్టుకపా వడంతో కాలనివాసులకు మరింత ఇబ్బందులు కల్గుతున్నాయి.ఇప్పటికైన అధికారులు పాలకులు స్పందించి నాణ్యమైన నిర్మాణం చేపట్టి త్వరిగతిన పనులు పూర్తి చేసి రహదారిని అందుబాటులోకి తీసుకరావలని కాలని వాసులు కోరుతున్నారు.







## ఆసియా గల్ఫ్ దేశాల సమవేశంలో తెలంగాణ వాసికి అరుదైన అవకాశం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఖతార్ దేశ రాజధాని దోహా విమానాశ్రయానికి చేరుకున్న వలస కార్మిక నాయకుడు స్వదేశ్ పరికిపండ్ల ఖతార్‌లోని గల్ఫ్ జెఏసి బృందం సోమవారం స్వాగతం పలికింది.తాళ్లపల్లి ఎల్లయ్య,మధుకరన్,సుందరగిరి శంకర్ గౌడ్,చింతకుండ మహేందర్‌లు స్వాగతం చెప్పిన వారిలో ఉన్నారు.ఈ నెల 13 నుంచి 15 వరకు మూడు రోజుల పాటు ఖతార్‌లో జరుగనున్న రక్షిత,సక్రమ,క్రమబద్ధ వలసల కొరకు ప్రపంచ సంఘటిత ఒప్పందం(గ్లోబల్




కాంపాక్ట్ ఫర్ సేఫ్,ఆర్డర్లీ అండ్ రెగ్యులర్ మైగ్రేషన్ జిసిఎం)అమలు సమావేశంలో స్వదేశ్ పరికిపండ్ల పాల్గొంటున్నారు.గల్ఫ్ దేశాలనుండి వాపాస్ వచ్చిన వారు జీవితంలో స్థిరపడటానికి భారత ప్రభుత్వం,వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టాయి,ఎలాంటి ప్రణాళికలు రచించాయి,ఇందులోని విజయాలు,వైఫల్యాలుపై స్వదేశ్ ఒక విశ్లేషణ పత్రాన్ని సమర్పించారు.ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను(సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్) సాధించడానికి గల్ఫ్ దేశాల నుండి భారతదేశానికి వాపస్ వచ్చిన వలస కార్మికుల పునరావాసం, పునరేకీకరణ ఒక వాహకం గా ఏ విధంగా ఉపయోగపడుతుంది అనే అంశంపై ఆయన ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

## బస్సు నడపాలని వినతి

వీర్నపల్లి, ప్రభాతవార్త:

వీర్నపల్లి మండలం అడవిపదిర, కంచర్ల, మద్దిమల్లకు బస్సు సర్వీసు



నడపాలని సోమవారం పలువురు ప్రజాప్రతినిధులు డిపో మేనేజర్ మనోహర్‌కి వినతి పత్రం సమర్పించారు. బస్సులు రాకపోవడంతో గ్రామస్తులతోపాటు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కిలోమీటర్‌ల మేర నడుచుకుంటూ వెళ్లి ప్రైవేటు వాహనాల్లో కిక్కిరిసి ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంల సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు ఎడ్ల సాగర్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్‌నాయక్ నాయకులు తిప్పవరం భాస్కర్, ముడుపు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామిని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు.



# జాతీయ సమైఖ్యత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్

*గంగాధర,ప్రభాతవార్త..*



తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జాతీయసమైఖ్యత వజ్రోత్స వాలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని చొప్పదండి శాసనభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలోని తన నివాసంలో సోమవారం ఆరు మండలాల అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని అన్నారు. క్యాబినెట్ నిర్ణయం మేరకు మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్ర మాలకు అన్ని ఏర్పాట్లు చూడాలని అధి కారులకు దిశా నిర్ధేశం చేశారు. ఈకార్యక్రమంలో బాగంగా ఈనెల 16న గంగాధర జెడ్పిహెచ్ఎస్ నుండి ఎక్సు రోడ్ అంబేద్కర్ చైరస్తా వరకు వివిధ కళాకారులతో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, విద్యార్థుల బాగ స్వామ్యంతో దాదాపు 15 వేల మందితో పెద్దఎత్తున ర్యాలి నిర్వ హించాలని అన్నారు. బతుకమ్మలు ఒగ్గడోలు కోలా టాలు, తెలంగాణా అమరవీరుల వేషా దారణలు ఉండే విధంగా ఏర్పాట్లు చూడాలిని అధి రారులకు సూచించారు. సభ అనంతరం బోజన సదూపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో ఆర్డివో పిడి శ్రీలత,, చొప్పదండి సిఐ రవీందర్,6 మండలాల తహాసీల్దార్లు, ఎంపిడివోల,ఎస్సైలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన నియామకం

*పెద్దపల్లి, ప్రభాతవార్త:*



ప్రగతి మత్స్య కార్మిక సేవాసమితి మండల అధ్యక్షుడిగా పెద్దపల్లి జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన సబ్బు సతీష్ నియమి తులయ్యారు. ఈ మేరకు వ్యవస్థాపక అధ్యక్షుడిగా పుస్తెం శ్రీనివాస్ నియామ కపత్రాన్ని అందించారు. ఈ సంధర్భంగా సబ్బు సతీష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘ అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు.

## బీసీ విద్యార్థి గర్జనను జయప్రదం చేయాలి

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



బీసీ సంక్షేమ సంఘం నేతల పిలుపు మేరకు విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జాతీయ బీసీ సంక్షేమ యువజన విద్యార్థి సంఘాల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16న జిల్లా కేంద్రంలో తలపెట్టిన విద్యార్థి గర్జనను విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘ రాష్ట్ర కార్యదర్శి శికారీ గోపికృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కరీంనర్ జిల్లా కేంద్రంలోని భగత్నగర్ బృందావన్ గార్డెన్లో నిర్వహించనున్న విద్యార్థి గర్జనకు జాతీయ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు బీసీ ముద్దుబిడ్డ ఆర్.కృష్ణయ్య హాజరు కానున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలక తీతంగా బీసీ నాయకులందరూ తరలిరావాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికై ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని పూర్తి అమలు చేయాలని సంక్షేమ హాస్టల్లో పెరిగిన ధరలకు అనుగుణంగా వృత్తి విద్యా కోర్సు లు వెంటనే ప్రారంభించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజు దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్యాలయాల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు మెస్ చార్జీలు, స్కాలర్షిప్లు తక్షణమే పెంచాలని, బీసీ విద్యార్థి గర్జనకు విద్యా ర్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రవీణ్ కుమార్, కొక్కుల సుమిత్, మచ్చ హేమంత్, నాగరాజు, అనీల్కుమార్, రక్షిత్, సుశీల్, శ్రీనివాస్, విజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారం చూపాలి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



### గతేడాదిలో 89 బిలియన్ డాలర్ల విదేశి మారక ద్రవ్యాన్ని పంపిన ప్రవాసులు

### అంతర్జాతీయ వలసకార్మిక నాయకుడు మంద భీంరెడ్డి

గల్ఫ్ దేశాల నుండి వివిధ కారణాల వల్ల భారత్కు వాపస్ వచ్చే కార్మికులను ఆదుకో వడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒక శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని అంతర్జాతీయ వలస కార్మిక నాయకులు మంద భీంరెడ్డి ప్రభుత్వాలుకు సూచించారు.ఈ నెల 13,14న జి(20) దేశాల కార్మిక మంత్రుల స్థాయి సదస్సు జరుగనున్న నేపథ్యంలో వలస కార్మికుల అభిప్రాయాలను వ్యక్తం చేయడం కోసం సోమవారం ఇండోనేషియాలోని మైగ్రెంట్కేర్ అనే సంస్థ సి(20) అనే సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్ సమాంతర సమావేశాన్ని (సైడ్ ఈవెంట్) నిర్వహించింది.ఇండోనేషియాలోని బాలిలో ప్రత్యక్ష సమావేశం ఏర్పాటు చేసి,జూమ్ ద్వారా వివిధ దేశాల నుంచి ప్రతినిధులు ఆన్లైన్లో పాల్గొనేలా నిర్వహించారు. సమావేశంలో జూమ్ ద్వారా ఆన్లైన్లో భారత ప్రతినిధిగా పాల్గొన్న వలస వ్యవహారాల విశ్లేషకులు,అంతర్జాతీయ వలస కార్మిక నాయకుడు మంద బీంరెడి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సందర్భంగా గల్ఫ్ నుంచి భారత్కు వాపస్ వచ్చిన లక్షలాది మంది కార్మికులు వారికి రావాల్సి న జీతం బకాయిలు, పొందలేక పోయారని విమ ర్శించారు. 10 మిలియన్ల మంది భారతీయ కార్మికుల చెమట చుక్కల ద్వారా సంపాదించిన సొమ్మే అధికమని ఆయన పేర్కొన్నారు.కోవిడ్ సందర్భంగా విదేశాల నుంచి వాపస్ వచ్చిన కార్మికులను అధిక విమాన చార్జీలతో కేంద్ర ప్రభుత్వం,క్వారంటేన్ చార్జీలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెట్టాయని మంద భీంరెడ్డి విమర్శించారు.వాపస్ వచ్చిన వారిని ఆదుకోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి పునరావాస కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శించారు.కోవిడ్ 19 మహమ్మారి వలన ఉత్ప న్నమైన పరిస్థితులు,వాతావరణ మార్పులు, యుద్దాలు,ప్రపంచ ఆర్థిక మాంద్యం,కంపెనీలు దివాలా తీయడం, వీసాలు లేని వారిని వాపస్ పంపే ఆమ్నెస్టీ(క్షమా బిక్ష) లాంటి సంక్షోభాలకు పరిష్కారం చూపేలా ఆకస్మిక ఆపద,విపత్తు నివారణ లాంటి వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని భీంరెడ్డి సూచించారు.

## జల ధిగ్బందంలో నారాయణపూర్ శాశ్వత పరిస్కారానికి ఇంకెన్నాళ్ళో

*గంగాధర,ప్రభాతవార్త..*



వర్షం పడుతుందంటే ఈ గ్రామంలో ప్రజలకు పనుకు ..రోజు వివిధ పనులపై వెళ్తె ఇంటికి గమ్యస్థానం చేరుకోవడం ఎలా ...ఈ సరిస్థితి ఇంకెన్నాళ్ళు.. శాశ్వత పరిస్కారానికి ఇంకెన్నాళ్ళు...ఆవేదనలో బిక్కుబిక్కు మంటూ కాలం వెళ్ళ బోసుకోవలసిందేనా..మారోదనలు,బాధలు పట్టించుకునేది ఎవరు ఏ అధికారి కన్నెతి చూడదు ,సెల్పి దిగి వెళ్ళి పోవడంతో మీ పని అయిపోయిందా...కరెంటు ఫోల్స్ విరిగాయి ,నీటి సరఫరా లేదు ఇన్ని బాధులు అనుభవిస్తూన్నా తమని పట్టించుకోవడంలో అన్ని శాఖల అధికారులు విఫల మయ్యారు. నేను తాత్కాలిక మరమత్తుతో చేయడానికి ప్రయతం చేశా.. మళ్ళి వరుదలొస్తే మాపరిస్థితి ఏంటీ అని ఆవేదనలో శుక్రవారం జరిగిన జనరల్బాడీ సమావేశంలో ప్రస్తావించిన నారాయణపూర్ గ్రామ సర్పంచ్ నజీర్. మరుసటి రోజు భారీ వర్షం కురిసి మళ్ళి రాకపోకలు నిలిచి పోయాయి. విద్యార్థులు,వివిధ వృత్తి వెళ్ళే వారు ఆగిపోవలసి వచ్చింది. గతంలో విద్యార్థులకు దాదాపు పదిరోజులు చదువులకు ఆటంకం ఏర్పడింది. కూలీ పనికి వెళ్ళలేక ఇబ్బందులు పడ్డారు .గత 50రోజులుగా కష్టాలు అనుభవిస్తున్న తాత్కాలిక మరమత్తులు చేస్తు సమస్యకు శాశ్వత పరిస్కారం చూపకపోవడంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. శాశ్వత పరిస్కారానికి పై స్థాయి అధికారులు స్పందించాల్సి న అవసరం ఉంది. ఏదైనా అత్యవసరం అయ్యే సంఘటనలకు బాధ్యులు ఎవరనేది ప్రశ్నార్థకంగానే మారిపోయింది. వెంటనే శాశ్వత మరమత్తులు చేసి తమను ఆదుకోఫల్ ఫోటో)వాలని గ్రా ప్రజలు కోరుతున్నారు.

## వరదల ప్రభావలతో నష్ట పోయిన వారిని ప్రభుత్వం అదుకోవాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా భారిగా కురుస్తున్న వర్షలకు నష్టపోయిన వారికి గుర్తించి ప్రభుత్వ అదుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యానారయణ వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ భారిగా కురుస్తున్న వర్షాలకు జిల్లా వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్లు, చెరువులు,వరదల ప్రభావంతో మృతి చెందిన వారిని ప్రభుత్వం అదుకోవాలని అన్నారు.ఇండ్లలోకి వరద నీరు చేరి ఇబ్బందులు పడిన వారి సమస్యలను పరిష్కరం చేయాలని అన్నారు. పంట నష్ట పోయిన వారికి ప్రభుత్వం గుర్తించి వారి నష్ట పరిహారం అందించాలని అన్నారు.మంత్రి కేటిఆర్ సిరిసిల్ల అభివృద్ధికి కోట్ల రుపాయలు నిధులు మంజురు చేసిన అధికారులు తూతూ మంత్రంగా పనులు నిర్మించి ప్రజాధనం వృద్ధ చేయడం జరుగుతుందని అరోపించారు.జిల్లాలోని ప్రధాన రహదారులు జలమయం అయ్యావని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ , జిల్లా మహిళ అధ్యక్షురాలు కాముని వనిత, కూస రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు డబ్బులేవీ?

### ప్రజావాణిలో కలకలం

### పురుగుమందు డబ్బాలతో ఆందోళన

### అధికారుల హామీతో విరమణ

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

దళితబంధు డబ్బులు జమకావడం లేదంటూ హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఇల్లందకుంట మండలానికి చెందిన పలు గ్రామాల దళితులు సోమవారం కరీంనగర్ కలెక్టరేట్లో ఆందోళనకు దిగారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు విజ్ఞప్తులు స్వీకరిస్తున్న క్రమంలో దాదాపు 50 మంది వరకు ఒక్కసారిగా పురుగుల మందు డబ్బాలతో ఆందోళన చేయగా కలకలం రేపింది. తమకు దళితబంధు డబ్బులు మంజూరు కాకపోతే ఆత్మహత్యలే శరణ్యమంటూ పురుగుల మందు డబ్బాలతో బైఠాయించి నిరసన వ్యక్తం చేయడంతో గందరగోళం నెలకొంది. ఇప్పటివరకు ఒక్కొక్క లబ్దిదారుడు 10 నుంచి 15 సార్లు ధరఖాస్తు చేసుకున్నా ఆ ధరఖాస్తులు ఎంపిడివో కార్యాలయాన్ని దాటి జిల్లా కలెక్టరేట్కు చేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట్లో తమ అకౌంట్లలో 9.90 లక్షలు వేసిన తర్వాత విత్డ్రా చేసేందుకు వీలు లేకుండా ఖాతాను తాత్కాలికంగా నిలిపివేశారని( హోల్డ్లో పెట్టారని) వాపోయారు. ఫలితంగా తాము ఈ పథకం ద్వారా లబ్ధి పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దళితబంధు పథకం మంజూరులో అధికారులు జాప్యం



చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకుని లబ్దిదారులను సముదాయించారు. అధికారులు అర్జీలు తీసుకుని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో విరమించారు.

# సహకార సంఘం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయం

**- చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి**

*ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :*

ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయమని సంఘం చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇట్టి సమావేశంలో ఏప్రిల్ 01,2022 నుండి సెప్టెంబర్ 01, 2022 వరకు జరిగిన ఆదాయ వ్యయ నివేదికలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అలాగే 2021-22 సంవత్సర ఆడిట్ నివేదికలను సమర్పించినట్లు తెలిపారు. ఎల్లారెడ్డిపేట సంఘ గ్రామ పరిధిలో రైతులకు ఎరువులు మరియు విత్తనాల కొరత లేకుండా ఎల్లారెడ్డిపేట కార్యాలయ ఆవరణలో గోదాం నిర్మించినట్లు తెలిపారు. అదేవిధంగా సర్వేపల్లి శివారులో 27 గుంటల స్థలాన్ని కొనుగోలు చేసి డీజిల్ బంక్ నిర్మాణం మరియు ప్రక్కన ఖాళీ స్థలంలో 500 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా త్వరలోనే పెట్రోల్ అందుబాటులోకి తెస్తామని చెప్పారు. పదిర, వెంకటాపూర్, బండలింగంపల్లి రైతులకు విత్తనాలు ఎరువులకు ఇబ్బంది కలగకుండా గోదాముల నిర్మాణం చేపడుతామన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి పరచడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు, టెస్కాబ్, క్యాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సహకారంతో దీర్ఘకాలిక రుణాలు పెద్ద ఎత్తున ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఆర్థిక స్వావలంబన సాధించాలంటే వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలు అయిన డెయిరీ, గొర్రెలు, పట్టు పురుగులు, కోళ్ళ పెంపకం, బోరు మోటార్ పైప్‌లైన్, ట్రాక్టర్, హార్వేస్టర్‌లకు సహకార సంఘాలు ఇచ్చే దీర్ఘకాలిక రుణాలు వాడుకొని ముందుకు సాగాలన్నారు. ఎన్నడూ లేని విధంగా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు రుణమాఫీ తొందరగా అమలు చేయాలని ఈ మహాజన సభలో తీర్మానం చేసి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు జంగిటి సత్తయ్య, డైరెక్టర్‌లు కోనేటి ఎల్లయ్య, నేవూరి వెంకటనరసింహారెడ్డి, ల్యాగల సతీష్, దొమ్మటి నర్సయ య్య, గోగూరి ప్రభాకర్‌రెడ్డి, కనకట్ల సుధాకర్, గొట్టె సరిత సురేందర్, సంఘం ఇంచార్జి సీఈవో నాగవేణి శ్రీబాబు, సంఘం సిబ్బంది చందనం రాఘవేందర్, బర్కా ఎల్లం, చింతకింది శ్రావణ్, చిందు శ్రీనివాస్, కొప్పు యాదగిరి, జంగం దేవ య్య, రైతులు శ్రీపాల్‌రెడ్డి, గడ్డం ఆనందం, సందుపట్ల లక్ష్మారెడ్డి, సింగరపు మధు, గుండాడి రాంరెడ్డి, గుండాడి వెంకట్‌రెడ్డి, గుండారపు వెంకట్‌రెడ్డి, సర్వయ్యగారి పద్మారెడ్డి, బండారి బాల్‌రెడ్డి, నిమ్మ నారాయణరెడ్డి, వంగాల లక్ష్మణ్, సురా అశోక్, రఘురాములు, ఎల్.మల్లేశం, కొండయ్య, ముత్యాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# వీర తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

**- మతోన్మాదులకు మాట్లాడే హక్కు లేదు**

**- తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల విగ్రహాలను సిరిసిల్లలో ఏర్పాటు చేయాలి**

**- సిపిఎం పార్టీ తంగళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ డిమాండ్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం సిపిఎం పార్టీ తంగళపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఇందిరమ్మ కాలనీ గ్రామంలో సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆనాడు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన మహోన్నతమైన పోరాటం వీర తెలంగాణ సాయుధ పోరాటమని అన్నారు. పోరాటంలో దాదాపు 4 వేల మంది కమ్యూనిస్టులు తమ ప్రాణాలు అర్పించారని భూస్వాముల చెర నుండి 10 వేల గ్రామాలకు విముక్తి పలికి 10 లక్షల ఎకరాల భూమిని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పంచిన ఘనత తెలంగాణ సాయుధ పోరాటానికి ఉందని గుర్తు చేశారు. ఈ పోరాటం కుల, మత, ప్రాంతాలు అనే బేధాలు లేకుండా భూస్వాములకు వ్యతిరేకంగా బానిస బతుకుల విముక్తి కోసం దున్నే వాడికే భూమి ఉండాలని నినాదంతో జరిగిందని అన్నారు. ప్రస్తుతం బిజెపి పార్టీ ఆర్ఎస్ఎస్ సంస్థలకు తెలంగాణ సాయుధ పోరాటంతో ఎలాంటి సంబంధం లేకున్నా వారి రాజకీయ లబ్ధి కొరకు ఆనాటి తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా అభివర్ణిస్తూ, వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని అన్నారు. కానీ ఆ నాటి పోరాటంలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముస్లిం నాయకులు కూడా పాల్గొన్నారన్నారు. సెప్టెంబర్ 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న జిల్లాలోని నాయకుల విగ్రహాలను సిరిసిల్లలోని కొత్త చెరువు మినీ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార క్రమంలో సిపిఎం పార్టీ మండలశాఖ నాయకులు మోర అజయ్, గోవిందు లక్ష్మణ్, గడ్డం ఎల్లయ్య, జెల్ల సదానందం, అక్కల శ్రీనివాస్, ఆడెపు శుభశేఖర్, రవి, మహేష్, రాజశేఖర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ డ్యాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా సురేష్

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో జరిగిన తెలంగాణ డ్యాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ మొదటి సర్వసభ్య సమావేశంలో ఎస్.సురేష్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీగా వి.సురేష్, కోశాధికారిగా ఎస్.వెంకటేష్‌లు ఎన్నికయ్యారు. సురేష్ నృత్యరంగానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రముఖ సినిమా కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చేతుల మీదుగా చిరు సత్కారం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, జాతీయ డాన్స్ శిక్షకులు వినోద్, శేఖర్, ఆల్ ఇండియా డాన్స్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బిశ్వజిత్ మహంతి, పాన్ ఇండియా కొరియోగ్రాఫర్స్ జానీ మాస్టర్, శేఖర్ మాస్టర్, గణేష్ మాస్టర్, తెలంగాణ డ్యాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే డ్యాన్స్ మీట్‌కు హాజరైన పొదిలి శ్యామ్ త్వరలో జిల్లా స్థాయిలో ఎంపికలు నిర్వహించి కళాకారుల్లో ప్రతిభకు పదును పెట్టనున్నట్లు తెలిపారు.



# చిన్నలింగాపూర్‌లో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అవినాష్‌రెడ్డి, ఎంపిటిసి బైరినేని రాము, విద్య కమిటీ చైర్మన్ గాలిపెల్లి తిరుపతి, ప్రధాన ఉపాధ్యాయురాలు పావని, సిపిఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు హరికృష్ణరెడ్డి, ఉపాధ్యాయులు నరసయ్య, ఆంజనేయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యలపై అంబేద్కర్, పూలే విగ్రహాలకు వినతి

**నేడు చలో అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలి:జేఏసీ**

*రామగిరి-ప్రభాతవార్త*

సెంటీనరీ కాలనీలోని అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వినతి పత్రాన్ని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జేఏసీ నాయకులు కార్మికులతో కలిసి సోమవారం అందజేశారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరికాలనీ అంగడి బజారు చౌరస్తా వద్ద గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు హైపవర్ వేతనాలు చెల్లించాలని వినతిపత్రాన్ని అందించిన అనతరం వారు మాట్లాడుతూ కార్మికులకు హైపవర్ వేతనాలు అదే విధంగా విద్య, వైద్యం సదుపాయాలతో పాటు మౌళిక వసతుల కల్పనలో మొండి వైఖరిని వీడి తక్షణమే వారికి హైపవర్ వేతనాలతో పాటు, తదితర హక్కులను కల్పించాలన్నారు. లేకుంటే రాబోయ్యే రోజుల్లో సింగరేణి అధికారుల ఇండ్లను ముట్టడి చేస్తామని అన్నారు. అదే విధంగా ఈ రోజు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యాలో పాల్గోన్ని విజయవంతం చేయ్యాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జేఏసీ నాయకులు ఐఎఫ్‌టీయూ ఆకుల వెంకన్న, ఏఐటీయూసీ బుర్ర తిరుపతి, సీఐటీయూ కుమార్ స్వామితో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మూల్మూరి శ్రీనివాస్, వుయ్యాల కుమార్ స్వామి గౌడ్, తదితరులున్నారు.



# బిర్లా స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుక

*కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:*

గ్రాండ్ పేరెంట్స్ డే పురస్కరించుకుని బిర్లా ఓపెన్‌మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిండర్ గార్డెన్ పిల్లల తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలు హాజరు కాగా ఘనంగా వేడుక నిర్వహించారు. మనవళ్లు, మనవరాళ్లతో కలిసి స్కూల్‌కి హాజరై ఈ కార్యక్రమాన్ని తిలకించారు. కార్యక్రమంలో కొన్ని ఆటలు వారి పిల్లలతో కలిసి ఆడారు. పాటలు, నృత్యప్ర దర్శనలతో అలరించారు. పిల్లలు వేసిన బొమ్మలు చూసి మురిసిపోయారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ బబిత విశ్వనాథన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## దళిత బంధు పిఓపి షాపును ప్రారంభించిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన పాత సంధ్య సారయ్యకు దళిత బంధు పథకంలో మంజూరైన పిఓపి




షాపును జమ్మికుంట మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్, 30వ వార్డు కౌన్సిలర్ మద్ది లావణ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం దళితులను పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ దళితులను ధనవంతులు చేయాలనే లక్ష్యంతో దళిత బంధు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, దళితులు దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రామ్మూర్తి, నరేందర్, రాజేష్, శివ, లల్లు, రమణ, అనిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

### -- గురువులకు ఘన సన్మానం

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణానికి చెందిన పలువురు ఉపాధ్యాయులను వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ వృత్తిలో ఆదర్శంగా నిలుస్తూ ఎన్నో సేవలు అందించిన వారికి గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందిన పలువురికి ఘన సన్మానం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా



విచ్చేసిన గుండా చంద్రయ్య (రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ ) మాట్లాడుతూ.... సమ సమాజ స్థాపన జరగాలంటే ఉపాధ్యాయులే ముఖ్య భూమిక పోషిస్తారని అన్నారు. అవార్డు గ్రహీతలు పబ్బతి రాజగోపాల్, అనంతుల రాజు, అనంతుల వరలక్ష్మి, రావికంటి పద్మలను శాలువాలతో సన్మానించారు. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ.... మాకు ఈ సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాచం సత్యనారాయణ, వైశ్య వికాస వేదిక సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాత డిగ్రీ కళాశాలను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

ప్రభుత్వ పాత డిగ్రీ కళాశాలను సోమవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల పరిసరాలను పరిశీలించారు. కళాశాలలో నెలకొన్న చెత్త, విరిగిన మొక్కలు తొలగించి పాత కళాశాల నుండి కొత్త కళాశాలకు వెళ్ళే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, దిడ్డి రాము, పొనగంటి సారంగం, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

### -- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

మహిళలు, గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు.



జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, పిల్లల ఎదుగుదల గురించి శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహిళలు గర్భిణీగా ఉన్నప్పుడు సరైన పౌష్టికాహారం తీసుకున్నట్టయితే పిల్లలలో ఎదుగుదల బాగుంటుందని కాబట్టి అంగన్‌వాడీ టీచర్లు మీ యొక్క సెంటర్స్‌కు వచ్చే గర్భిణీలకు, చిన్న పిల్లలకి మీ సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, ఏసిడిపిఓ సరస్వతి, సిడిపిఓ భాగ్యలక్ష్మి, ఏసిడిపిఓ మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నగునూర్ చెక్ డ్యాం నిర్మాణంలో నాణ్యతాలోపం

### -- కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలి

### -- బిజెపి మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*

సుమారు 12 కోట్ల రూపాయలతో నిర్మించిన నగునూర్ చెక్ డ్యాం పనుల్లో నాణ్యతాలోపం కొట్టొచ్చినట్లు కనబడుతున్నదని, అధికారుల



పర్యవేక్షణ కొరవడిన కారణంగానే సంబంధిత కాంట్రాక్టర్ పనులను నాణ్యతగా చేయలేదని, జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే వీరిపై చర్యలు తీసుకోవాలని బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని నగునూర్ చెక్‌డ్యాంను బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా మాడిశెట్టి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.... నాసిరకం నిర్మాణంతో చెక్‌డ్యాం కరకట్టలు, కల్వర్టు కూలిపోతుందని తెలిపారు. మంత్రి కుటుంబ సభ్యుడే బినామీగా కాంట్రాక్టర్ పనులు చేయడం వల్ల ఈ పరిస్థితి నెలకొందని ఆరోపించారు. చేసిన కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన చెక్‌డ్యాం నిర్మాణంపై తక్షణమే అధికారులు నాణ్యత కమిటిని ప్రకటించి ప్రజల అనుమానాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్యాలలో యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు

*మల్యాల, ప్రభాత వార్త:*

విఆర్ఏలు చేపట్టిన ఉద్యమ బాటకు మద్దతుగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో సోమవారం అసెంబ్లీ ముట్టడి పిలుపు సందర్భంగా మల్యాల పోలీసులు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ మేరకు పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో చొప్పదండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యపు శంకర్, నాయకులు వెలమ లక్ష్మారెడ్డి, దూలం రామాంజనేయులు, లక్ష్మణ చారి, కులగాని మారుతి, నరేష్, ముదం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సఖి కేంద్రం ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో సోమవారం విద్యార్థులకు సఖి కేంద్రం పెద్దపల్లి వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం సెంటర్ ఆడ్మినిస్ట్రేటర్ దారవేణి స్వప్న మాట్లాడుతూ.... సఖి కేంద్రం యొక్క ఐదు రకాల సేవలను గురించి 580 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, చీటింగ్ కేసులు, ఆడపిల్లల అమ్మకం, లైంగిక దాడుల గురించి ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి. జావిద్, స్కూల్ స్టాఫ్ సఖి కేంద్రం పారామెడికల్ స్టాఫ్ సిరిసిల్ల స్వప్న, డ్రైవర్ మాటూరి సంతోష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## మ్యాడంపల్లిలో హిందీ పండిత్ డెప్యుటేషన్ రద్దు చేయాలి

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలోని ప్రభుత్వ మండల ఉన్నత పాఠశాలకు చెందిన హిందీ పండిత్ పోస్ట్ డిప్యూటేషన్ ఉత్తర్వులను రద్దు చేయాలని ఎంపిటిసి సభ్యురాలు ముదిగంటి వనిత రాజు రెడ్డి కోరారు. ప్రభుత్వ పాఠశాలలో 140 మందికి పైగా విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని, అందులో 6,7,8 తరగతులు ఉన్నందున ఆయా విద్యార్థులకు బోధన ఎంతో అవసరమని, హిందీ పండిత్ డిప్యూటేషన్‌పై పంపించడానికి అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని, పాఠశాలలో హిందీ బోధన కుంటుపడకుండా చర్యలు తీసుకోవాలని సోమవారం ఈ సందర్భంగా వారు మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్ కి వినతి పత్రం అందించారు.

## యువతికి వైద్య చికిత్సకు ముత్యంపేట సర్పంచ్ భరోసా

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పంచాయితీ పరిధిలోని కొండగట్టులో గల వడ్డెర కాలనీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బొంతల మంజుల(18) అనే యువతి కిడ్నీ సంబంధిత వ్యాధితో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా, వారి కుటుంబ సభ్యులు ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డిని సంప్రదించి పరిస్థితిని వివరించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న యువతికి వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించి సహకరిస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. ఈ మేరకు సోమవారం కరీంనగర్‌లోని భూమారెడ్డి ప్రైవేటు ఆసుపత్రిలో యువతిని చేర్పించి ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వర్గాలను కోరారు. నిరుపేద యువతిని ఆసుపత్రిలో చేర్పించిన సర్పంచ్ తిరుపతి రెడ్డి ఉదారతను పలువురు కొనియాడారు.



# పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి

**- ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

నేరడిగొండ, ప్రభాతవార్త

పత్రిక రంగంలో వివిధ రకాల పత్రికల్లో పని చేస్తున్న పాత్రికేయుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు నివాసంలో ఎమ్మెల్యేను నేరడిగొండ మండల నూతన ప్రెస్‌క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పత్రిక రంగ అభివృద్ధికి కృషి చేస్తుందని సూచించారు.



ఈకార్యక్రమంలో అధ్యక్షులు కొప్పుల ప్రమోద్, గౌరవాధ్యక్షులు వనియొద్దీన్, ఉపాధ్యక్షుడు ఏలేటి సృజన్‌రెడ్డి, రాథోడ్ అజయ్ రామారావు, అజార్, దేవేందర్, పోతన్న, గంగయ్య, మదన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మజ్ఞానంతోనే నిత్యానందము

**- శ్రీకృష్ణానంద**

ఆదిలాబాద్, ప్రభాతవార్త

అనిత్యమైన ఈ ప్రపంచంలో వ్యక్తులు, వస్తువులు, విషయ సుఖాలతో నిత్యానందాన్ని పొందలేమని, కేవలం ఆత్మజ్ఞానం ద్వారా మాత్రమే మానవుడు నిత్యానందముతో జీవించగలడని శ్రీకృష్ణానంద అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు సమీపంలో గల అధ్యాత్మిక నిత్య అధ్యయన కేంద్రమైన తద్వనంలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఆధ్యాత్మిక అమృతోపన్యాసం చేశారు. భగవంతునిపై విశ్వాసం ఉంచి సద్గురువు ద్వారా వేదాంత జ్ఞానాన్ని పొందితే మోక్షం సిద్ధిస్తుందన్నారు. భక్తులు కనీసం రోజుకు రెండు గంటలైనా శాస్త్ర అధ్యయనం, పూజ, జపం, ధాన్యం తదితర భక్తి కార్యక్రమాల కోసం కేటాయించాలని సూచించారు. ప్రతి ఆదివారం సాయంత్రం 6.30గంటల నుంచి 8గంటల వరకు ఈ ఆధ్యాత్మిక ప్రవచనం ఉంటుందన్నారు. ఆసక్తిగల భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తప్పులు లేని ఓటరు జాబితా తయారు కొరకు ఆధార్ అనుసంధానం

**- జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి**

మంచిర్యాల, ప్రభాతవార్త

తప్పులు లేని ఖచ్చితమైన ఓటరు జాబితా తయారు చేసేందుకు ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళీకేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ట్రెయినీ కలెక్టర్ పి. గౌతమితో కలిసి ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానంపై రూపొందించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఖచ్చితమైన వివరాలతో తప్పులు లేని ఓటర్ల జాబితాను బలోపేతం దిశగా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో పనిచేయాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరరు కార్డుకు ఆధార్ నెంబరును అనుసంధానం చేసుకోవాలని, ఇందు కొరకు స్వచ్ఛందంగా ఓటర్లు ముందుకు రావాలని తెలిపారు. ఫారం 6 బి ద్వారా ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ అనుసంధానం చేసుకోవాలని, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది కేంద్రానికి వచ్చే గర్భిణులు, బాలింతలు అనుసంధానం చేసుకునేందుకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వం జారీ చేసిన సంబంధిత గోడప్రతులను అంగన్వాడీ కేంద్రాలలో ప్రదర్శనకు ఉంచాలని తెలిపారు. జిల్లా నోడల్ అధికారి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించి నిర్ణయించిన తేదీల ప్రకారం ఆధార్ అనుసంధానం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతన ఓటరుగా నమోదుకు ఫారం-6 ను వినియోగించి 18 సం॥ల వయస్సు నిండిన వారందరు తమ ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, ఫారం-8 ద్వారా ఎపిక్‌లో చిరునామా, వివరాల మార్పులు, సవరణల కొరకు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ కార్డు నెంబర్ ఓటర్ కార్డుకు అనుసంధానం చేయకపోయినప్పటికీ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంటుందని, ఒకే చోట ఓటు హక్కు వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఆధార్ నెంబర్‌ను ఓటర్ కార్డుకు అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు.



## ఆదిలాబాద్ వార్త



## ప్రజాసంగ్రామ యాత్రలో పాయల్ శంకర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ నియంతృత్వ పాలనను అంతమోదించేందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రజా సంగ్రామయాత్రను సోమవారం ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఇప్పటి వరకు మూడు విడతల్లో కొనసాగించారు. నాల్గొవ విడత ప్రజాసంగ్రామ యాత్రను కుద్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ ఈ యాత్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ కుమార్‌రెడ్డి, డీకే అరుణ, బీజేపీ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

సిరికొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాల భవనంలో పశువైద్యశాలను మార్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, యువకులు సోమవారం తహసీల్దార్ సర్ఫ్రారాజ్ నవాబ్, ఎంపీడీఓ సురేష్, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీలకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## మేనేజర్ ప్రజ్ఞ సేవలు అభినందనీయం: సీఈఓ

ఆదిలాబాద్, ప్రభాతవార్త

మండలంలోని సుంకిడి గ్రామంలో ఉన్న సహకార సంఘం బ్యాంక్‌లో మేనేజర్‌గా గత కొన్నాళ్లుగా గొప్ప సేవలందించి రైతులకు అన్ని విధాలుగా సహకరిస్తూ అందరితో కలిసి మెలిసి ఉండేదని తలమడుగు సొసైటీ సీఈఓ శ్రీనివాస్ అన్నారు. ఇక్కడి నుంచి బదిలీపై ఇచ్చోడకి వెళ్తున్న మేనేజర్ ప్రజ్ఞను తలమడుగు సహకార సంఘం ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా శాలువాతో సన్మానించి శ్రీకృష్ణుడి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ బ్రాంచ్‌కి కొత్తగా రవియాదవ్ మేనేజర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఆయనను కూడా సత్కరించారు. ప్రజ్ఞకు వీడ్కోలు పలుకుతూ రవి యాదవ్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీఈఓ మోతె శ్రీనివాస్ సొసైటీ సిబ్బంది సాగర్, గంగయ్య, బీమారావు, సత్యనారాయణ, ముస్తపా తదితరులు పాల్గొన్నారు.








# 16 నుంచి 18 వరకు జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ**

**నిర్మల్, ప్రభాతవార్త :**

ఈనెల 16 నుంచి 18 వరకు మూడు రోజులపాటు జరిగే జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను నిర్వహించుటకు ప్రభుత్వం నిర్ణయించినందున, ఈ కార్యక్రమాలను విజయవంతం చేయుటకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అధికారులను ఆదేశించారు. సోమవారం రోజున జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.. ఈనెల 16న జిల్లాలో నియోజకవర్గాల వారీగా హెడ్ క్వార్టర్‌లలో 15 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించుటకు ప్రజాప్రతినిధులు, పోలీసు, రెవెన్యూ, జిల్లా అధికారులు, ప్రజలు అందరూ ఇందులో భాగస్వాములు అయ్యే విధంగా రూట్ మ్యాప్ తయారు చేసుకుని ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని, అనంతరం కౌంటర్ల వారీగా మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు, వచ్చే బస్సుల పార్కింగ్, టాయిలెట్స్ మొదలైన సౌకర్యాలు



ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా భైంసా, ఖానాపూర్, నిర్మల్ నియోజకవర్గాలలో ర్యాలీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సెప్టెంబర్ 17న జిల్లా కేంద్రాలలో ముఖ్య అతిథులచే జాతీయ పతాకావిష్కరణ ఉంటుందని, అన్ని మండలాల నఉండి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు సెప్టెంబర్ 17న ఉదయం 7 గంటలకు హైదరాబాద్ వెళ్లవల్సి ఉంటుందని, 62 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ తరలించే సమయంలో తహసిల్దార్, ఎంపిడివో, పోలీసు ఆఫీసర్లు ప్రతీ బస్‌కు ఇంచార్జిలను ఏర్పాటు చేయాలని, తాగునీరు, ఆహార ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సెప్టెంబర్ 18న జిల్లా కేంద్రంలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు హేమంత్ బోర్కడే, రాంబాబు, డిఎస్‌పి, జిల్లా రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు, ఎంఆర్‌ఓ, మున్సిపల్ కమీషనర్లు తదితరులు ఉన్నారు.

## ఘనంగా గణేశుడి శోభాయాత్ర

**పెంబి,ప్రభాతవార్త**

పెంబి మండల కేంద్రం దళిత కాలనీలోని లక్కీ ఫ్లవర్‌స్టార్ యూత్ వినాయకుడి నిమజ్జనోత్సవాన్ని యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఇన్ని రోజులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి గణేశుడిని మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాజేందర్,మహేష్, పరమేష్,శేఖర్,ప్రవీణ్,మహేష్, అశోక్,నరేష్,అరుణ్, నరేందర్,రాజేశ్వర్, వినోద్, యూత్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## ఉద్యోగులను సన్మానించిన డిసిసిబి వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి

**లక్ష్మణచందా,ప్రభాతవార్త**

మండలంలోని ఏడీసిసిబి బ్యాంకులో పనిచేస్తున్న మేనేజర్ చంద్రకాంత్ మరియు అసిస్టెంట్ మేనేజర్ మనవితారెడ్డి బదిలీపై వెళ్తునున్న క్రమంలో క్రమంలో ఇరువురికి డీసీసిబి వైస్ చైర్మన్ పీఏసీఎస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసిబి వైస్ చైర్మన్ రఘునందర్ రెడ్డి, జడ్పిటిసి ఓస రాజేశ్వర్, మండల కన్వీనర్ కోరుపల్లి కృష్ణారెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ సంఘం వెంకట్రాజు, నాయకులు రవి సుధాకర్, సుమన్, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మేనేజర్‌ను సన్మానిస్తున్న డీసిసిబి వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి



రోడ్లపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

## గ్రామాల్లో జలయమైన రహదారులు

**- ప్రజలకు తప్పని ఇబ్బందులు**

**ముధోల్,ప్రభాతవార్త**

మండలం కేంద్రమైన ముధోల్‌తో పాటు వివిధ గ్రామాల్లో గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి జనజీవనం అస్తవ్యస్తమైంది. లో లేవల్ వంతెనల నుండి నీటి ప్రవాహం ఉధృతంం కావడంతో ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులకు గురవుతున్నారు. అదే విధంగా గ్రామాల్లోని రహదారులు జలమయమయ్యాయి. వర్షాలు కురవడంతో పత్తి,సోయ పంటలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. అయితే వాగులు, వంకలు పొంగి పొర్లడంతో పంట చేనులోకి నీళ్ల చేరి పంటలకు నష్టం వాటిల్లింది. దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. రహదారులు సైతం భారీ వర్షాలకు చిత్తడిగా మారాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చిన్నారులు, వృద్ధులు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. దీంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ప్రవేటు ఆసుపత్రిలో రోగులు చికిత్స కొరకు తరలివస్తున్నారు. సాధారణ రోజుల కంటే ప్రస్తుతం రోగుల సంఖ్య పెరిగిందని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలన్నారు.



ఇండ్ల ఆవరణలో నిలిచి ఉన్న వర్షపు నీరు



## స్వర్ణ ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు

**– మూడు గేట్ల ఎత్తివేత**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని స్వర్ణ ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. గత రెండు, మూడు రోజుల నుండి ఎగువ ప్రాంతాలైన మహారాష్ట్రలో భారీగా వర్షాలు కురుస్తున్నందున స్వర్ణ జలాశయంలోకి అక్కడి వరదనీరు వచ్చి చేరుతుండడంతో అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు మూడు గేట్లను ఎత్తివేశారు. స్వర్ణ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1183 అడుగులు కాగా, ప్రస్తుతం 1183 అడుగులకు చేరుకోవడంతో ఎగువ నుండి వస్తున్న 25 వేల క్యూసెక్కుల వరదనీటిని మూడు గేట్ల ద్వారా 25 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల ప్రజలు, రైతులు, కూలీలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.



## వీఆర్‌వోలను ఘనంగా సన్మానించిన రెవెన్యూ సిబ్బంది

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**

ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వీఆర్‌వోలను ఆయాశాఖలకు బదిలీచేసిన సంగతి తెలిసిందే. కాగా లోకేశ్వరం మండల తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన పలువురు వీఆర్‌వోలు సోమవారం రోజున తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా కార్యాలయ సిబ్బంది వారిని మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సరిత, డిప్యూటి తహసిల్దార్ అశోక్‌లు మాట్లాడుతూ.. తోటి సిబ్బందితో మమేకమై విధులు నిర్వహించి మండల వాసులకు సేవలందించిన వీఆర్‌వోలు ఎక్కడ పనిచేసిన వారు ఆయురారోగ్యాలు, పదోన్నతులు, పేరు ప్రతిష్టలు పొందాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ నరేంధర్, జూనియర్ అసిస్టెంట్ నరేష్, ఏఎస్ఓ సౌజన్య, ఆపరేటర్లు పోశెట్టి, సాయి, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం దిశగా కృషి

**- జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి**

మంచిర్యాల, ప్రభాతవార్త

ప్రజావాణి కార్యక్రమంలో ధరఖాస్తుదారులు చేసుకున్న ఆర్జీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో ఆర్జీదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన నోముల రాజేందర్ తనకు పొనకల్ గ్రామ శివారులో 16 ఎకరాలు 6 గుంటల భూమి ఉండగా 13 ఎకరాల 36 గుంటల భూమిని విక్రయించామని, మిగతా భూమిని కొందరు కబ్జా చేసి భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇట్టి విషయంపై తగు విచారణ జరిపి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ ధరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం సర్వ గ్రామానికి చెందిన గోదరి లింగయ్య తనకు సర్వ గ్రామ శివారులోని భూమిని మరొక వ్యక్తి తప్పుడు పత్రాలతో తన ే ఎ రి ట



మార్చుకొని విక్రయించడం జరిగిందని, ఈ విషయమై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన భుక్య శ్రీనివాస్ తనకు దండెపల్లి మండలం మేదరిపేట గ్రామ శివారులో నివాస స్థలం ఉందని, ఇట్టి భూమికి సంబంధించి నాలా కన్వర్షన్ కూడా పొందియున్నానని, ఇల్లు నిర్మించుకొనుటకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ ధరఖాస్తు చేసుకున్నారు. కాసిపేట మండల కేంద్రానికి చెందిన దుర్గం కిష్టయ్య తనకు 57 సంవత్సరాలు ఉన్నాయని, నిరుపేద అయిన తనకు వృద్ధాప్య ఫించన్ ఇప్పించాలని కోరుతూ ధరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండల కేంద్రానికి చెందిన ఇమ్మిడిశెట్టి శంకరయ్య తన దరఖాస్తులో దండెపల్లి శివారులోని తనకు చెందిన భూమిని ఇతరులు కబ్జా చేసి భయబ్రాంతులకు గురి చేస్తున్నారని తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమంలో అందించిన ధరఖాస్తులకు ఆయా సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త



## వజ్రోత్సవ కళారూపాల సన్నాహక సమావేశం

మంచిర్యాల, ప్రభాతవార్త

తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ గారి సమక్షంలో ఈ నెల 18న విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రదర్శించనున్న కళాబృందాల బాధ్యుల సన్నాహక సమావేశం సోమవారం మంచిర్యాల జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డి.ఈ.ఒ ఎస్. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలువురు కళాబృందాల బాధ్యులకు ప్రదర్శనల గురించి, విధి విధానాల గురించి మార్గదర్శనం చేశారు. ఈ కళారూపాల ప్రదర్శనలకు సమన్వయ కర్తలుగా గుండేటి యోగేశ్వర్, కొండు జనార్ధన్‌లు వ్యవహరిస్తారని డి.ఈ.ఒ. తెలిపారు. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల బాధ్యులు, స్వచ్ఛంద కళాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# మ్యూజియంలో అలంకార మొక్కలను ఏర్పాటు చేయండి

**– అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

కెరమెరి,ప్రభాతవార్త

జోడేఘాట్‌లోని ట్రైబల్ మ్యూజియంలో అలంకారణకు సంబంధించిన మొక్కలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. సోమవారం మండలంలోని జోడేఘాట్‌లోని మ్యూజియం, పల్లె ప్రకృతివనం, అంగన్‌వాడీ కేంద్రం మ్యూజియం పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ప్రకృతి వనంలో కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, మొక్కల సంరక్షణకు పెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. చిన్న పాట్నాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్ గురించి వాకబ్ చేశారు. జోడేఘాట్, బాబిఝురి గ్రామాల్లో పాఠశాలలను తనిఖీ చేసి పాఠశాలల పరిసరాలు , పరిశుభ్రతను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలోని



తరగతుల నిర్వహణను గమనించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి సామర్థ్యంపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. జోడేఘాట్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అందుబాటులో లేకపోవడం కారణంగా ఆయనపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను ఆదేశించారు. తిరుగు ప్రయాణంలో బాబెఝురి, శాటిలైట్ పాఠశాలని సందర్శించి విద్యార్థులకు పాఠ్యంపై మెలకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోతిరాం, ఎంపిడిఓ సత్యనారాయణగౌడ్, ఎంపీఓ సుదర్శన్, ఈజీఎస్ ఏపీఓ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత మజ్జిగ పంపిణీ..

మంచిర్యాల, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని నిమజ్జనంలో భాగంగా మార్కెట్ యందు ఖగఓం" అష్టోత్తర యోగా ఫీట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా యోగా సభ్యులు అందరూ పాల్గొని సర్వీస్ చేసి విజయవంతం చేశారు. మున్ముందు రాబోయే కాలంలో కూడా యోగా సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలను ఎన్నో చేస్తూ ముందు ఉంటారని యోగా పీఠ అధ్యక్షులు ముక్త వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శి కోడూరి శ్రీనివాస్, గురూజీ గుండా విజయకుమార్ ఆర్యా ఒక ప్రకటనలో తెలిపారు.

# అపరిశుభ్రత పట్ల ప్రిన్సిపల్‌పై ఎస్సీ కార్పోరేషన్ ఈడీ మండిపాటు



బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ కళాశాలను ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ స్వచ్ఛ గురుకుల్‌లో సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని కిచెన్‌షెడ్, డార్మిటరీ పరిసరాలను పరిశీలించారు. వీటిలో భోజనం వేస్టేజీ ఎక్కడపడితే అక్కడ పడవేసి ఉండడం, వేస్టేజీపై ఈగలు వాలి ఉండడంతో గమనించిన ఈడీ అపరిశుభ్రతను చూసి ప్రిన్సిపల్ స్వరూపపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని భోజనశాల చుట్టూ ఎలాంటి చెత్త, వేస్టేజీ ఉండకుండా చూడాలని శాసించారు. అపరిశుభ్రతతో దోమలు ఈగలు పెరిగిపోయి విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. ఇక్కడ వర్మీ కంపోస్ట్ షెడ్డు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ఇందుకు ఈజీఎస్ అధికారులను సంప్రదించాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. మరోసారి వచ్చి పాఠశాలను పరిశీలిస్తానని పరిస్థితి ఇలానే ఉంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని ఈడీ అన్నారు. ఆయన వెంట ఎంపిడీఓ డి. రాజేందర్ ఈ జీ ఎ స్ ఏ పీ ఓ జీనత్ తదితరులు ఉన్నారు.





కుమ్రంభీం ఆసిఫాబాద్



వార్త

# వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

**- ఐటిడిఏ పీఓ వరుణ్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి**

జైనూర్,ప్రభాతవార్త

ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటిస్తు అప్రమత్తంగా ఉండాలని ఐటిడిఏ పీవో వరుణ్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. సోమవారం సిర్పూర్ యు మండలంలోని పండిగి గ్రామంలో మెగా మొబైల్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాంత ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందుబాటులో ఉండేలా హైదరాబాద్ నుండి ప్రత్యేక వాహనం ద్వారా మెగా మొబైల్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం గ్రామంలో 6 రోజుల పాటు కొనసాగుతుందన్నారు. ప్రజలు సమస్యలుంటే ఆరోగ్య పరీక్షలు చేయించుకుని చికిత్సలు పొందాలని పిలుపునిచ్చారు. ఈ వాహనం ద్వారా మంచి సేవలు అందుబాటులోకి వస్తే ఐటిడిఏ ద్వారా వాహనం తీసుకొస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకుని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ డీఎంహెచ్ఓ కుడ్మెత మనోహర్, అడిషనల్ డీఎంహెచ్ఓ సుధాకర్ నాయక్, సర్పంచ్ ఆత్రం జాలింషావు, గ్రామస్థులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

## మాజీ కేంద్ర మంత్రి మృతిపట్ల సంతాపం

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

కేంద్ర మాజీ మంత్రి, బీజేపి నాయకుడు, ప్రముఖ సినీ నటుడు కృష్ణంరాజు మృతిపట్ల బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్ సంతాపం తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కృష్ణంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకుడు మృతిచెందడం తీరని లోటని పార్టీకి, అభివృద్ధికి ఎంతో తోడ్పడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు కమలాకర్, సాయినాథ్, అక్షయ్,నాని, తదితరులు ఉన్నారు.

## ఉప సర్పంచ్ తండ్రిని పరామర్శించిన లోలం శ్యాంసుందర్

లోకేశ్వరం, ప్రభాతవార్త

లోకేశ్వరం మండలంలోని నరసింహనగర్ తండ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ ఆడె నరేంధర్ తండ్రి బలరాం గత కొన్ని రోజులుగా అనారోగ్యంబారిన పడి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మండల తెరాసా నాయకులు సోమవారం రోజున ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు లోలం శ్యాంసుందర్, మండల తెరాసా కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, పిఎసిఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, సర్పంచ్ వెంకట్‌రావు, పలువురు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ బోర్డు సాధనకై ఉద్యమించాలి

కెరమెరి, ప్రభాతవార్త

డ్రైవర్‌ల సంక్షేమ బోర్డుతో పాటు కనీస వేతనాలకై సంఘటితంగా ఉద్యమించాలని ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుష్పల శ్రీకాంత్ అన్నారు. రాష్ట్రంలోని 14 లక్షలకు పైగా డ్రైవర్లు ఉన్నారని, డ్రైవర్ అనే వ్యక్తి విధులు నిర్వహించకుంటే రవాణా వ్యవస్థ స్తంభించిపోతుందన్నారు. డ్రైవర్ల సేవలను ప్రభుత్వం గురించడం లేదన్నారు. 75 ఏళ్లుగా ప్రభుత్వాలు జీవన భద్రతకి, సంక్షేమానికి కృషిచేయలేదని ఆరోపించారు. ప్రమాదాల వల్ల నష్టపోయిన డ్రైవర్ల కుటుంబాలకు రూ. 5లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు. మరణించిన డ్రైవర్ల కుటుంబాలకు రూ. 10లక్షలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లోకేష్, శ్రీనివాస్, ఉపాధ్యాక్షుడు రాజేందర్, మండల కన్వీనర్ ఆనంద్‌రావు, డ్రైవర్లు శ్రీనివాస్, సురేష్,ఫతేఖాన్, శివాజి, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద వికలాంగుడికి పోలీసుల చేయూత

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం ఎస్ఐ జగదీష్, కానిస్టేబుల్ నయీంలు నిరుపేద వికలాంగుడికి చేయూత నందించారు. కాగజ్‌నగర్ మండలంలోని జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన నిరుపేద రైతు బొమ్మెన కిషన్ గతంలో యాక్సిడెంట్‌లో ఎడమ కాలు కోల్పోవడంతో ఇంట్లోనే ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఈస్‌గాం ఎస్ఐ జగదీష్ నిజామాబాద్‌లోని డీఎల్ఎస్ఏ సంస్థ వారు ఉచితంగా కృతిమ కాళ్లను అందిస్తున్నారని తెలుసుకుని ఆన్‌లైన్‌లో కిషన్ వివరాలను రిజిస్ట్రేషన్ చేయించారు. ఈనెల 14లోపు నిజామాబాద్‌కు వెళ్లి కొలతలు ఇవ్వవలసి ఉండగా, కిషన్ వద్ద డబ్బులు లేవని తెలుసుకుని ఎస్ఐ, కానిస్టేబుల్‌లు రెండు వేల రూపాయలు ఇచ్చి నిజామాబాద్‌కు పంపించారు. దీంతో గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, ఎస్ఐ, కానిస్టేబుల్‌ను అభినందించారు.

## పటిష్టంగా షీ టీమ్స్

ఆసిఫాబాద్,ప్రభాతవార్త



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో షీటీంలు పటిష్టంగా పనిచేస్తున్నారని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఎస్పి మాట్లాడుతూ మహిళలకు రక్షణగా షీటీమ్స్ పనిచేయాలని, మహిళలపై దాడులు, వేధింపులు, ఆడ పిల్లల పట్ల ఆకతాయిల చేష్టలకు చెక్ పెటేందుకే షీటీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలపై ఆగడాలు హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా మహిళలపట్ల అసభ్య కరంగా ప్రవర్తించే పోకిరిలను అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని తెలిపారు. గడిచిన ఎనిమిది మాసాల్లో నమోదైన కేసులే దీనికి ఉధాహరణగా చెప్పవచ్చన్నారు. జిల్లాలో నాలుగు షీటీమ్స్ పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. షీటీమ్స్ మొదలైన కొత్తలో అధిక సంఖ్యలో ఫిర్యాదులు వచ్చేవని తెలిపారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలో షీటీమ్స్‌పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో కేసుల సంఖ్యలో తగ్గుతూ వచ్చాయని పేర్కొన్నారు. మహిళలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే 9346987214 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతా..

**- అరిగెల నాగేశ్వర్‌రావు**

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

పిడుగుపాడుతో మృతిచెందిన గొర్రెల యజమానులకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తన నివాసంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదివారం కుమ్రం భీం జిల్లా తిర్యాణి మండలం గంభీరావు పేట్ పంచాయతీ పరిధిలోని ఏదులపాడు గ్రామ సమీపంలో పిడుగుపాటుతో 152 గొర్రెలు మృతిచెందాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపేద యాదవులకు చెందిన గొర్రెలు మృత్యువాత పడడం తీవ్ర విషాదాన్ని నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో కష్ట, నష్టాలను కోర్చి యాదవులు గొర్రెల పెంపకమైన కులవృత్తిని చేస్తున్నారని తెలిపారు. ఎనిమిది మంది యాదవులకు చెందిన 152 గొర్రెలు కోల్పోవడం బాధాకర మన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌తో చరవాణిలో మాట్లాడడం జరిగిందని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లడం జరిగినట్లు తెలిపారు. బాధితులకు న్యాయం చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతూ డీఆర్ఓ సురేష్‌కు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో గంభీరావు పేట్ మాజీ సర్పంచ్ రాజయ్య, టీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు అహ్మద్, మైనార్టీ నాయకుడు నిస్సార్, గొర్రెల బాధితులు మల్లేష్, ఐలయ్య, భూమయ్య, మల్లయ్య, సుధాకర్‌తో పాటు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్

# తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** జిల్లాలో ఈ నెల 16 నుంచి 18 వరకు తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, జిల్లా అదనపు కలెక్టర్‌లు బి సత్యప్రసాద్, ఖీమ్యానాయక్‌లతో కలిసి వేడుకల నిర్వహణపై జిల్ల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16న సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో జాతీయ సమైక్యతా స్ఫూర్తి పెంపొందించేలా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించాలన్నారు. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కొత్తగా ఆసరా పింఛన్‌లు మంజూరైన లబ్దిదారులకు మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం పార్కింగ్ స్థలంలో కొత్తగా ఆసరా పింఛన్‌లు మంజూరైన లబ్దిదారులకు స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 17న ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ





కార్యక్రమం ఉంటుదని తెలిపారు. ఇదే హైదరాబాద్‌లో చేపట్టనున్న ఆదివాసీ భవన్, బంజార భవన్‌లను ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నుంచి షెడ్యూల్డ్ తెగల వారు పాల్గొనేందుకు సంబంధిత జాబితా సిద్ధం చేయాలని జిల్లాలోని ప్రతి మండలం నుంచి బస్సులు ఏర్పాటు చేయలన్నారు. బస్సుల నిర్వహణకు ఆయా మండలాలకు బాధ్యులను నియమించాలని కలెక్టర్ తెలిపారు. 18న జిల్లా కేంద్రంలో జాతీయ సమైక్యతను చాటేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ డిపిఆర్ఓ, డిఈఓలను ఆదేశించారు. మూడు రోజుల పాటు జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. జిల్లాఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ ఈ వేడుకలు సజావుగా జరిగేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రత, పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని ఎస్పీ తెలిపారు. సమావేశంలో ఆర్‌డిఓ శ్రీనివాసరావు, సిరిసిల్ల డిఎస్పీ విశ్వప్రసాద్, జడ్పీ సిఈఓ గౌతంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, జిల్లా రవాణ అధికారి కొండల్‌రావు, ఆర్‌అండ్‌బి కిషన్‌రావు, డిపిఆర్‌ఓ మామిండ్ల దశరథం, అదనపు డిఆర్‌డిఓ మదన్ మోహన్, సిరిసిల్ల తహసీల్దార్ విజయ్ కుమార్, వేములవాడ తహసీల్దార్ రాజు, పట్టణ సిఐ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 213 ధరఖాస్తులు

**- ఆర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్**





**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ద్వారా 213 ధరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అదనపు కలెక్టర్ జి.వి శ్యాం ప్రసాద్‌లాల్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రధానంగా ఎస్సీ కార్పోరేషన్ శాఖకు 80 ధరఖాస్తులు, మున్సిపల్ కార్పోరేషన్‌కు 15 ధరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి ధరఖాస్తుపై అధికారులు సానుకూలంగా వ్యవహరించి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రియాంక, ట్రైనీ కలెక్టర్ వాట్సాల్ టొప్పో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పౌష్టిక ఆహారంతోనే ప్రతి మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి అన్నారు.పోషక మాసం పోషక అభియాన్‌పై టిఆర్ నగర్ అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిడిపిఓ వీరలక్ష్మి,సూపర్‌వైజర్ జానకి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో అనేక రసాయనాలతో పిండించి చేసిన కూరలను,ఆహార దాన్యాలను తినడం వలన అనేక రకాల అనారోగ్య సమస్యలు తలెత్తున్నాయి అని,కావున మ న ఊర్లో పండించిన కూరగాకయలను,ఆకుకూరలను వండి పిల్లలకు,తల్లులకు గర్భిణీలకు అందించాలని సూచించారు.ప్రతి నెల 1వ తేదినా అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఎత్తు,బరువులు చూసుకొని,ఎత్తు తగ్గ బరువు లేక బలహీనంగా ఉంటే పిల్లలకు టీచర్ల సలహాలు తీసుకొని పౌష్టికఆహారం అందించాలని తల్లులకు తెలిపారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పోషణ విలువలతో కూడిన ఆహారాన్ని వండి అందిస్తున్నామని అన్నారు.పోషక అవసరాలలో అధికశాతం మాంసకృత్తులు, ఐరన్ లాంటివి ఇవ్వాలనేదే ఐసిడిఎస్ లక్ష్యం అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వనిత, వసంత, రజిత, ఏఎన్ఎం సమత, ఆశా కార్యకర్తలు మంజుల, జయ, లలిత, ఆయాలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ బాలింతల ఓటరు నమోదుకు ప్రత్యేక డ్రైవ్

**- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్**

**- ఓటరు చైతన్య కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** గర్భిణీ, బాలింతల ఓటరు నమోదుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటరు చైతన్య కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ ఆవిష్కరించారు. మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇది వరకు ఓటరుగా నమోదు చేసుకుని గర్భిణీలు, బాలింతలు అందరూ కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఈ నెల 12 నుంచి 16 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. నోడల్ అధికారులతో సమన్వయంతో అంగన్‌వాడీ టీచర్ల సహకారంతో ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కచ్చితమైన వివరాలు ఇచ్చి తప్పుల్లేని ఓటర్ల జాబితాను బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలని కోరారు. జిల్లా సంక్షేమ అధికారి కె.సబిత కుమారి మాట్లాడుతూ ఫారం బి నింపి, ఓటర్ గుర్తింపు



కార్డుకు ఆధార్ లింకు చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. తోటి మహిళలందరికీ ఈ సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు జివి శ్యాం ప్రసాద్‌లాల్, గరిమ అగర్వాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, మెప్మా పీడీ బి.రవీందర్ తదితరులున్నారు.

## అథ్లెటిక్స్‌లో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు అభినందనలు

**- కలెక్టర్ ఆర్‌వి కర్ణన్**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** అథ్లెటిక్స్‌లో మంచి ఫలితాలు సాధించిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అభినందించారు. మే 2022, ఆగస్టు 2022, సెప్టెంబర్ 2022 గచ్చిబౌలిలో, మెదక్, వరంగల్‌లో జరిగిన అథ్లెటిక్స్‌లో మెడల్స్ సాధించిన క్రీడాకారులను సోమవారం సాయంత్రం కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో ఇకముందు కూడా క్రీడల్లో మంచి ఫలితాలు సాధించి కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అథ్లెటిక్స్‌లో కరీంనగర్ జిల్లా క్రీడాకారులు వివిధ మెడల్స్ సాధించినందుకు



అభినందించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ లెనిన్, జిల్లా యువజన అధికారి కీర్తి రాజవీర్, క్రీడాకారులు తదితరులున్నారు.

# 20లోగా దళితబంధు గ్రౌండింగ్ పూర్తి చేయాలి

**- కలెక్టర్ ఆర్‌వి కర్ణన్**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధు పథకం ద్వారా ఎంపికైన లబ్దిదారుల గ్రౌండింగ్ ప్రక్రియను సెప్టెంబర్ 20లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితబంధు లబ్దిదారుల గ్రౌండింగ్ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితబంధు లబ్దిదారులకు గ్రౌండింగ్ త్వరగా పూర్తి చేయాలని, క్లస్టర్ అధికారులు, ఎంపిడివోలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లబ్దిదారులకు యూనిట్ల ఎంపికపై స్పష్టమైన అవగాహనను కల్పించాలని సూచించారు. ఎప్పటికప్పుడు లబ్దిదారుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. దళితబంధు లబ్దిదారులు పొందిన వాహనాల తాత్కాలిక రిజిస్ట్రేషన్ అయిన వాటిని పర్మినెంట్ రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జివి. శ్యామ్ ప్రసాద్‌లాల్, గరిమ అగర్వాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్, జడ్పీ సీఈవో ప్రియాంక, జిల్లా నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ రాంబాబు, ఎంపిడివోలు, క్లస్టర్ అధికారులు పాల్గొన్నారు.





# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వర పరిష్కారం చూపాలి

మొదటి పేజీ తరువాయి

జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక ఐఎంఏ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 22 మంది ప్రజల సమస్యలకు సంబందించిన ధరఖాస్తులను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,అరుణశ్రీలతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ప్రజల నుండి అందిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబందిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్‌కుమార్,జిల్లా అధికారులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.